Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 114 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 30-4-2025 పేజీలు :12 వెల : 2/-

## నిత్య కృషీవలుడు, స్నేహశీలి, పరిపాలనాదక్షుడు శ్రీ చిలుకల అంజయ్య గారి

## ఉద్యోగ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలతో..

# ఈ చిన్ని అభినందన అక్షరాల మాల!




చేవెల్ల మండలం, కౌకుంట్ల గ్రామం లోతల్లి చంద్రమ్మ - తండ్రి రామయ్య దంపతులు ప్రేమానురాగాల గుర్తుగా..15/04/1964 నతొలి సంతానం గా జన్మించిన చిలుకల అంజయ్యగారి, తరువాత..రెండవ సంతానం తమ్ముడు - యాదయ్య జన్మించారు.ఇద్దరు కుమారులకు, ప్రేమానురాగాలను పంచడంలో,సద్బుద్ధులను నేర్పడంలో బాధ్యతాయుతమైన పాత్ర పోషించిన ఆ తల్లితండ్రుల ప్రభావంతో..చదువులమ్మ చెట్టు నీడలో..అంజయ్య గారు..కౌకుంట్ల ప్రాథమిక పాఠశాల యందు 1 నుండి 3 వ తరగతి వరకు,చేవెళ్ళ మండలం, ఆలూరులోని ZPHS నందు 4 నుండి 10 వ తరగతి వరకు, పాఠశాల విద్యను కొనసాగించడం, వికారాబాద్ లోని SAP కాలేజీ లో ఇంటర్ విద్యను, సంగారెడ్డి నందు ITI,అదే సంగారెడ్డిలోని తారా కాలేజీ నందు డిగ్రీ చదువును పూర్తి చేసుకుని, వుద్యోగం పురుష లక్షణం అనే మాటలను అక్షర సత్యం చేస్తూ,1987, మే 02 న,గ్రూప్ IVలో తన ప్రతిభను చాటి,సంగారెడ్డి RDO ఆఫీసు నందు steno grapher గా మొదలయ్1994 నుండి సీనియర్ అసిస్టెంట్ గా, 2005 నుండి డిప్యూటి తహసిల్దార్ గా పనిచేసి, 2013 నుండి తహసిల్దార్గా పదోన్నతి సాదించి మొదటి పోస్టింగ్ నిజామాబాద్ జిల్లా, బికనూరు మండలం తహసిల్దార్..కామారెడ్డి జిల్లా, ఎ.ఓ. ఆర్డీఓ కార్యాలయం నందు.. కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి మండలం నందు.. తహశీల్దార్.. గా ఉద్యోగ బాధ్యతలను కొనసాగించిన చిలుకల అంజయ్యగారి ప్రస్థానం..

**ఇంతింతై,వటుడింతై అన్నట్టు..**

సిరికొండ మండల్, నిజామాబాద్
దోమకొండ మండలం కామారెడ్డి
ఎల్లారెడ్డి మండల్, కామారెడ్డి లింగాల ఘనపూర్
జనగాం కొడకండ్ల మండల్, జనగాం.యాలాల మండలం,, వికారాబాద్ ప్రాంతాలలో..

తహశీల్దార్గా.. బాధ్యతలను నిర్వర్తించి... నాణ్యమైన సేవలను, ప్రజలకు చెరువు చేసి..ప్రసంగాలతో పాటు,, అవార్డులు, రివార్డులు అందుకోవడం ఒక క్రమం అయితే..1983, ఏప్రిల్ 28 న..తనపై విశ్వాసంతో..ఎడమడుగులు నడచి,మూడు ముళ్ల బంధంతో..జీవిత భాగస్వామి పక్కన నిలిచిన శ్రీమతి లక్ష్మి గారి సహకారంతో..తానా తోట వారిలో, తన కుటుంబం సభలో స్ఫూర్తిని నింపడమే కాదు..

**కుమారులు..**

జగన్ మోహన్ రాజు & సచిన్..

**కుమార్తేలు..**

సులోచనా రాణి, రాణి హంసలత లకు.. జన్మనిచ్చి.. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆది దంపతుల త్యాగం మరువలేనిది.. కుటుంబం పట్ల, ఎనలేని వాత్సల్యం చూపే.. ప్రేమను రాగాలకు, నెలవుగా.. తన హృదయాన్ని నింపుకుని.. మీపదవీ విరమణ తరువాత కార్యాలయం యధావిధి గానే తెరుచుకోవచ్చు, పనులన్నీ సక్రమంగానే.. జరుగుతుండ వచ్చు.. కానీ మీరు లేని లోటు మాత్రం కనబడుతుంది.. కానీ ఈ ప్రయాణం ప్రతీ ఉద్యోగికి తప్పదు.. ఐతే మీ కోసంసరికొత్త ప్రభాత వెలుగు దివ్వెలు..స్వాగతం పలుకుతాయి..మీ శేష జీవితాన్ని.. ఆరోగ్యవంతంగా.. ఆనందంగా కొనసాగించాలని మనసారా కోరుకుంటూ..తోట ఉద్యోగస్థులు, శ్రేయోభిలాషులు, మిత్రులు.. మరియు.. అందమైన కుటుంబం నుండి.. చిలుకల అంజయ్య గారు.. అందుకోండి..ఈ హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు! ప్రత్యక్షంగా పదవి విరమణ శు భాకాంక్షలు డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్,

ఆర్ఐలు
1. వేణు
2. శివ చరణ్

కంప్యూటర్ ఆపరేటర్స్
1. శ్రీనివాస్
2. సుకర్ణ రెడ్డి
3. జూనియర్ అసిస్టెంట్ విజయ నరసింహ మరియు

ప్రత్యేక శుభాకాంక్షలు తో కొండాపూర్ మీసేవ నిర్వాహకులు షేక్ మన్సూర్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం

1.అలాగే రెవెన్యూ డిపార్ట్మెంటు స్టాఫ్ కొండాపూర్ మండలం
2. అలాగే రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్ మండలం వికారాబాద్ జిల్లా



సత్యమేవ జయతే


# ఉగ్రవాదం లేకుండా చేస్తాం : ప్రధాని మోదీ

పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి నేటికి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు.

తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ముగ్గురు సైన్యాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత, ప్రతీకారం తీర్చుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.%పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ముగ్గురు సైన్యాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత, ప్రతీకారం తీర్చుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మన ప్రతీకారం ఎలా ఉండాలి? దాని లక్ష్యాలు ఎలా ఉండాలి? దాని సమయం ఎలా ఉండాలి వంటి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సాయుధ దళాలకు ఇస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధాని మోదీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ పద్ధతి, లక్ష్యం, సమయాన్ని నిర్ణయించే అధికారం సైన్యానికి ఇచ్చారు.

సైన్యం సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి బలమైన ప్రతిస్పందన ఇవ్వాలనే భారతదేశం దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. సమావేశంలో, త్రివిధ దళాధిపతులు వారి కార్యాచరణ అంచనాలు, కార్యాచరణ ప్రణాళికలను ప్రధాని మోదీకి వివరించారు. ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం సైన్యానికి ఒక ముందస్తు అనుమతిగా, ప్రతీకారం తీర్చుకునే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబికింది. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్యాచరణలోకి వచ్చింది. భారతదేశ ఆత్మపై దాడి చేసేవారు నాశనం అవుతారని ప్రధాని మోదీ అన్నారు. దీని తరువాత, దేశం మొత్తం ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్నవారిపై కఠినమైన చర్య కోసం ఎదురు చూస్తోంది. ఇంతలో, మంగళవారం(ఏప్రిల్ 29) సాయంత్రం ప్రధానమంత్రి నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు కూడా పాల్గొన్నారు.ఉగ్రవాదానికి తగిన సమాధానం ఇవ్వడం మన దృఢ జాతీయ సంకల్పం అని ఈ సమావేశంలో ప్రధానమంత్రి స్పష్టమైన మాటలలో ఆదేశించారు. భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. దీంతో పాటు, మన ప్రతీకార పద్ధతి, దాని లక్ష్యాలు ఏమిటి, దాని సమయం ఏమిటో గురించి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సైనిక దళాలకు ఉందని ఆయన అన్నారు.

ఈ ఉగ్రవాద దాడి ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో గుర్తు తెలియని ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది అమాయక పౌరులను, ఎక్కువగా పర్యాటకులను దారుణంగా చంపారు. ఈ దాడి ఇటీవలి సంవత్సరాలలో పౌరులపై జరిగిన అత్యంత క్రూరమైన దాడిగా పరిగణిస్తున్నారు. ఈ సంఘటనలో పాల్గొన్న ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన, అడవి వైపు పారిపోయారు.

ఈ సంఘటన తర్వాత, దేశం మొత్తం ప్రభుత్వం తదుపరి చర్యపై దృష్టి సారించింది.ఉగ్రవాద దాడి జరిగిన రెండు రోజుల తర్వాత, అంటే ఏప్రిల్ 24న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్‌లోని మధుబని జిల్లాలో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఉగ్రవాదులకు, వారిని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి హెచ్చరిక చేశారు.

ఈ దాడి చేసిన ఉగ్రవాదులు, ఈ దాడికి కుట్ర పన్నిన వారికి ఊహించలేని విధంగా పెద్ద శిక్ష పడుతుందని ప్రధాని అన్నారు. ఉగ్రవాద దాడిలో అమాయక పౌరులు మరణించిన క్రూరత్వాన్ని చూసి యావత్ దేశం విచారంలో మునిగిపోయిందని ప్రధానమంత్రి అన్నారు. దేశస్థులు అసంతృప్తిగా ఉన్నారు. ఈ దుఃఖ సమయంలో, దేశం మొత్తం బాధితుడి కుటుంబానికి అండగా నిలుస్తుంది.

ఉగ్రవాద దాడిలో, ఒకరు తన కొడుకును కోల్పోయారు, మరొకరు తన సోదరుడిని కోల్పోయారు, మరొకరు తన జీవిత భాగస్వామిని కోల్పోయారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, మరణం పట్ల మన దుఃఖం ఒకటేబీ మా కోపం కూడా ఒకటే. దేశ శత్రువులు భారతదేశ ఆత్మపై దాడి చేయడానికి ధైర్యం చేశారు.

# ఆపరేషన్ 'కగార్'ను తక్షణం ఆపాలి : మంత్రి సీతక్క

హైదరాబాద్ : ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్ 'కగార్'ను తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య, డాక్టర్ ఎమ్ ఎఫ్ గోపీనాథ్, జంజర్ల రమేష్ బాబు మంగళవారం ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కతో భేటీ అయ్యారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేసేలా తన వంతు ప్రయత్నం చేయాలని వారు మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని కోరారు. వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తున్నటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని, అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు, ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని గుర్తు చేశారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలి తప్ప బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారని, వారికి తాను అండగా ఉంటానని తెలిపారు.

# ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేయాలి : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

గుంటూరు : ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పున: నిర్మాణం కోసం మే 2వ తేదీన విచ్చేయుచున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడుల మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పర్యటనలో పాల్గొనే ప్రజల పట్ల, అమరావతి ప్రాంతంలో అధికారులు, సిబ్బందితీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పర్యటనలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అమరావతి ప్రాంతంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు,సిబ్బంది తగిన ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా తాగునీటి ఏర్పాటు, మజ్జిగ ప్యాకెట్లు, రవాణా ఏర్పాట్లు, సేద తీర్చుకునేందుకు స్టాల్స్, చలివేంద్రాల ఏర్పాటు వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి సుమారు 90,000 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంటుందని అంచనా వేయడం జరిగిందని, వారికి ఎటువంటి లోటు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలానే పర్యటన అనంతరం సభ ముగిశాక ప్రజలు సురక్షితంగా తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేలా ప్రభుత్వం భరోసా కల్పించేలా అధికారులు పనిచేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మంత్రి జనార్దన్ రెడ్డి తో పాటు గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, గల్లా మాధవి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయకుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడుతుందని అన్నారు. "భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపించుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి" అని చెప్పారు. జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. "మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకాశాలను వృథా చేసుకోకూడదు" అని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగలమని, ఆ తపనతోనే రాజకీయాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉండాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి:మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.

అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో మంత్రుల భోజనం**

వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఎ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# ఆధార్ లాగా భూధార్ కార్డులు వస్తున్నాయి : మంత్రి పొన్నం



హైదరాబాద్ : రాష్ట్రంలో ఆధార్ కార్డుల లాగా భూధార్ కార్డులు వస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది భూ సమస్యలు వచ్చాయని, ఇచ్చిన హామీ మేరకు నూతన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎక్స్ వేదికగా మంత్రి ఆసక్తికర ట్వీట్ చేశారు. భూ భారతి పై అన్ని మండలాల్లో అధికారులచే అవగాహన కల్పిస్తున్నామన్నారు. భూమి అంటేనే ఆత్మగౌరవం అని అలాంటి భూమి పై పంచాయతీలు హత్యల వరకు దారితీస్తున్నాయని అన్నారు. భూ వివాదాల్లో గతంలో ఎంఆర్ఓను కూడా తగలబెట్టిన ఘటనలు చూశామన్నారు. ధరణి ద్వారా దశాబ్దాల క్రితం భూమి అమ్మిన కూడా తిరిగి అమ్మిన వ్యక్తి పేరు మీదనే భూ హక్కులు వచ్చాయన్నారు. దీని ద్వారా లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో భూమి అమ్మినప్పుడు ఆ గ్రామ పెద్ద మనుషులు చెప్తే అయిపోతుందని, తర్వాత తెల్ల కాగితాల మీద రాసుకోవడం రిజిస్ట్రేషన్ లు వచ్చాయన్నారు. ఇప్పుడు భూమి ఒకరిపై ఉంటే రిజిస్ట్రేషన్లు మరొకరి పై ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములు కాపాడండి ఆది ప్రజల ఆస్తి అని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి ప్రభుత్వ ఆస్తి ప్రజా అవసరాలకు విద్యా, వ్యవసాయ గ్రామ అవసరాల కోసం ఉపయోగించుకోవాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం చిగురు మామిడి మండల కేంద్రంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి పై అవగాహన సదస్సుకి హాజరు కావడం జరిగిందని తెలిపారు.

# తెలంగాణ ప్రతిష్ట పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు.. రేవంత్ రెడ్డి

- మే 10న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలు
- అతిథులు, పోటీదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం ఆదేశం
- విమానాశ్రయం, హెూటళ్లు, చారిత్రక ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతకు సూచన



హైదరాబాద్ : మిస్ వరల్డ్ -2025 పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టిసిపెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మిస్ వరల్డ్ -2025 ఏర్పాట్లపై ఇవాళ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు, తదితరులు హాజరైన ఈ సమీక్షలో.. మే 10 న ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 అందాల పోటీకి సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హెూటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పోటీలు నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ - 2025 పోటీలకు హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇవ్వనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. పోటీల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక పనులను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.మే 10వ తేదీ నుంచి మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, పోటీల్లో పాల్గొనేవారికి, హాజరయ్యే దేశ, విదేశీ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి బస, ప్రయాణం వంటి విషయాల్లో లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం కావడంతో భద్రతాపరమైన అంశాలపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా విమానాశ్రయం, అతిథులు బస చేసే హెూటళ్లు, వారు సందర్శించే అవకాశం ఉన్న చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరానికి వచ్చే అతిథులు హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా అనువైన ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోటీల ప్రారంభానికి సమయం దగ్గరపడుతున్నందున, నగర సుందరీకరణకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదుల్ని నిర్మూలించాల్సిందే.. పవన్ కల్యాణ్

- దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం వచ్చింది.
- హిందువులకు ఉన్నది ఒక్కదేశమే .. అది భారత్
- మధుసూధన్‌కు రూ.50లక్షల పరిహారం



అమరావతి: మంగళగిరి - ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ .. షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించే కార్యక్రమం మంగళవారం నాడు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో నిర్వహించారు.. ఈ సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నాదెండ్ల మనోహర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉండి పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతి మంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని తేల్చి చెప్పారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు.

ఉగ్రదాడిలో చనిపోయిన కావలికి చెందిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం. అది దేశంకోసం అయితే మన మరణానికి ఒక అర్థం ఉంటుంది. మదుసూదన్ కుటుంబం ఆ పరిస్థితి నుంచి బయటకు రావడం చాలా కష్టం. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారందరికి జనసేన పక్షాన నివాళి అర్పిస్తున్నాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలి....





.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... ప్రభుత్వ ఆరోగ్య శాఖను ప్రైవేటుపరం చేయడం ఆపాలి మంగళవారం వికారాబాద్ జిల్లా అధికారులకు మే 20న దేశవ్యపిత జరిగే సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ లలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి.స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, ఎండల తీవ్రస్థాయి పెరిగినందున గ్రామపంచాయతీ కార్మికులకు ఆఫ్ డే వర్క్ పెట్టాలి. పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం గుర్తింపు కార్డులు యూనిఫార్మ్ సభ్యులను బట్టలు ఇవ్వాలి అనేక త్యాగాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చుతూ నాలుగు లేబర్ కోట్లుగా మార్చి ఉద్యోగ కార్మికులకు నష్టం చేసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోర్టులను కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని. మే 20న జరిగే దేశవాపిత అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెకు అన్ని రంగాల ఉద్యోగ కార్మికులు అధికారులు సహకరించి జయప్రదం చేయాలని కోరుతూ నేడు హెల్త్ డిపార్ట్మెంట్ జిల్లా పంచాయతీ రాజ్ అధికారికి జిల్లా అదనపు కలెక్టర్ గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ మహిపాల్, పి రామకృష్ణ ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురా లు, మంగమ్మ, మాధవి లక్ష్మి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు పాండు, వెంకటరాములు, సిరియాలు సతీష్ బాలు తదితరులు పాల్గొన్నారు

# జెండా మోసిన క్యాడర్ కు సముచిత స్థానం కల్పిస్తాం





## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

సత్యమేవ జయతే:మెదక్త్వరలోనే పార్టీ పదవుల నియామకపు ప్రక్రియ మొదవులవుతోందని, కాంగ్రెస్ జెండా మోసినక్యాడర్ కు సముచిత స్థానం కల్పిస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటూ కాపాడుకుంటుందని అయన స్పష్టం చేశారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మెదక్ పట్టణంలోని హెచ్ కన్వేషన్ లో జరిగింది. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు గా రాష్ట్ర మత్స శాఖ కార్పొరేషన్ చైర్మన్ సాయి కుమార్,నేషనల్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్ హాజరైన ఈ సమావేశం డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పై వివరించారు. ఈ సందర్భంగా టెర్రరిస్టుల దాడిలో పహల్గాంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని జిల్లాలో ప్రగతి పరుగులు పెడుతుందని వివరించారు. రాష్ట్రంలోనే ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ఏడుపాయలకు ఇప్పటివరకు సీఎం హోదాలో ఎవ్వరు రాలేదని, కానీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఏడుపాయల, చర్చి అభివృద్ధికి వందల కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. గత పాలకులు పదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, కానీ కాంగ్రెస్ వచ్చిన తర్వాత అభివృద్ధి ప్రజలకు తెలుస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన ధరణి కేసీఆర్ కుటుంబానికి మాత్రమే పని చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ మాతతో అన్ని భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 22 వేల కోట్లు ఏకకాలంలోనే రైతు రుణ మాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధితో బీఆర్ఎస్ ఆగమాగం అవుతుందని, రజతోత్సవ సభ కూడా పూర్తిగా ఫెయిల్ అయిందని విమర్శించారు. మెదక్ ప్రజల కోసం మెడికల్ కళాశాల, సెంట్రల్ మెడికల్ స్టోర్, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ కళాశాల తీసుకువచ్చామని తెలిపారు. సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ కాంగ్రెస్ లో రెండు విధాల నేతలు, కార్యకర్తలు ఉన్నారని, ఎన్నికలు ముందు వచ్చిన, గతంలో ఉన్నవారు ఉన్నట్టు చెప్పారు. పార్టీ కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కోసం పదవుల కోసం దరఖాస్తులు తీసుకుంటామని చెప్పారు. పార్టీ నియోజకవర్గంలో రెండు బ్లాక్ గా ఏర్పాటు చేసి పదవులు ఇచ్చేలా అధిష్ఠానం కృషి చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉండి పార్టీకోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరు పదవులు పొందాలన్న ఉద్దేశ్యంతో పదవులకు దరఖాస్తులు తీసుకుని, పరిశీలన చేస్తామని చెప్పారు. ఇందులో ప్రతి ఒక్క కార్యకర్త దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ నేతలు ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సుప్రభాత రావు, పల్లె రామచందర్ గౌడ్, చంద్ర పాల్,ప్రభాకర్ రెడ్డి, హఫీజ్ తో పాటు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు.. పారదర్శకంగా భూభారతి చట్టం

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతీ భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవెన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. భూమికి సంబంధించిన రికార్డులన్నీ ప్రతీ సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు.

భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతీ భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తిరిగి ఆ భూములను ప్రజా అవసరాలకు వినియోగిస్తామని అన్నారు.

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అత్యంత



నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దఫదఫాలుగా పేదలందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో తాగునీటి అవసరాలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. సహకార పరపతి సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు.

అధికారుల బాధ్యత, జవాబుదారితనం పెరిగింది..

అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. భూభారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత, జవాబుదారితనం పెరిగిందని తెలిపారు. గ్రామ పరిపాలన అధికారుల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వం రూపొందించిందని, భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు. అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు. రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించవచ్చని తెలిపారు. కోర్టులకు వెళ్లవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసీల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకుపైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి,, మండల వ్యవసాయ అధికారి, రాజులనాయుడు, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు పోలు స్వప్న, డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణి, ఆర్ఐ అరుణ్ కుమార్, ఏఈవోలు అంజలి, అఖల, ఫరీదీ, సాయికుమార్, ప్రణయ్, సతీష్,, అనిత, శ్వేత, విజయ,అనిల్,ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్ వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతుల ధర్నా



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : దస్తురాబాద్ మండలంలోని పెరకపల్లె గ్రామంలో రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. దాదాపు 3 గంటలకు పైగా రోడ్డు పై బైఠాయించి రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 41 కిలోల 300 గ్రాముల ధాన్యం తూకం వేస్తున్నారు. రైస్ మిల్లులకు వెళ్లాక ధాన్యం దించుకోవడం లేదని, 43 కిలోల చొప్పున దించుకొంటాం, లేక పోతే దించుకోమని అని రైస్ మిల్ యజమానులు అంటున్నారు అని ఆరోపించారు.

అదనంగా రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు అని వాపోయారు. ప్రతి సంవత్సరం ఒక సంచి 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని కానీ అదనంగా ఒక కిలో తూకం వేసి రైస్ మిల్లులకు పంపిస్తున్నాం అని తెలిపారు. ఒక క్వింటాలుకు 7 కిలోల వడ్లు అదనంగా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక లారీలో 800 బస్తాలకు 40 క్వింటాల నష్టం జరుగా, దాదాపు 90 వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారు అని ఆరోపించారు.

అధికారులు వెంటనే రైస్ మిల్లర్ల యజమానులపై చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాగా విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసులు శాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు నివేదిస్తామని సర్ది చెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో డిటి యాదవ రావు, ఎస్ఐ కృష్ణా రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సంతోష్, రచన, రైతులు ఉన్నారు.

# మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పించాలి: ఎస్పీ మహేశ్ గీతే



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై గ్రామాల్లో ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. మత్తు పదార్థాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే పోలీస్ సిబ్బందికి సూచించారు. ఇవాళ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. పోలీస్ స్టేషన్కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు నమ్మకం, భరోసా కలిగించాలన్నారు స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల వివరాలతోపాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు,స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతోపాటు సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా రౌడీ, హిస్టరీ షీటర్లతోపాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలన్నారు.మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై గ్రామాల్లో ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# పహల్గాం దాడి.. పెద్దపల్లి పట్టణ బంద్ సక్సెస్



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఇవాళ చాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో పెద్దపల్లి బంద్కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో పెద్దపెల్లి పట్టణంలోని వర్తక, వ్యాపార, కూరగాయల దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. జమ్మూకశ్మీర్లోని పహల్గాం పర్యాటక కేంద్రంపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఉగ్రదాడిలో ప్రాణాలు విడిచిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఇవాళ చాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దపల్లి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో పెద్దపల్లి బంద్కు పిలుపునిచ్చాయి.

ఈ నేపథ్యంలో పెద్దపెల్లి పట్టణంలోని వర్తక, వ్యాపార, కూరగాయల దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా, కూరగాయల మార్కెట్, కమాన్ రోడ్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్, అమర్ నగర్, శాంతినగర్, చీకురాయ్ రోడ్లో వ్యాపార సముదాయాల యజమానులు స్వచ్ఛందంగా బంద్లో పాల్గొని అమరులకు నివాళులర్పించారు.

పెద్దపల్లి చాంబర్స్ ఆఫ్ కామర్స్ నాయకులు, సభ్యులు సయ్యద్ మస్రత్ ,శారద, రమేష్, వినోద్ కుమార్, జంగ చక్రధర్ రెడ్డి, పర్స సమ్మయ్య, క్రాంతి కుమార్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, రాజం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 22న జమ్మూకశ్మీర్ లోని అనంత్నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చిన సంగతి తెలిసిందే.

సత్యమేవ జయతే



# భూ భారతి చట్టం రైతుల పాలిట భూ సమస్యలు తీర్చే ఆయుధం లాంటిది

**అధికారాల వికేంద్రీకరణ**

**పౌతి కోసం నోటీస్ విధానం**

**సత్వర న్యాయ సేవలు**

**భూ భారతి తో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు**

**రైతులకు అండగా.. భూ భారతి చట్టం**

**అక్షాంశాలు, రేఖాంశాలతో పక్కాగా హద్దులు ,భూ పటం.**



సత్యమేవ జయతే:వట్పల్లి మంగళవారం వట్ పల్లి, అందోల్ మండల కేంద్రాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ మాధురి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూ భారతి చట్టం రైతుల పాలిట భూమి సమస్యలు తీర్చే శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తుంది అని పేర్కొన్నారు.

ఈ చట్టం లో అధికారాల వికేంద్రీకరణ, పౌతి కోసం నోటీస్ విధానం, సత్వర న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చట్టం తో భూ సరిహద్దుల మధ్య గొడవలు ఉండవు అని ,భూమికి భూదార్, అక్షాంశాలు రేఖాంశాల తో పక్కగా హద్దులు , భూ పటం ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.రైతులు భూ మాతను నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి భూములకు హక్కులు లేక గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, అందువల్ల రైతులు కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతు సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నుండి వచ్చిన సలహాలు, సూచనలు భూ భారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

భూముల హక్కులు సులువుగా రైతుకు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. భూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ కలుగుతుందనిపట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు.

రైతులు గ్రామాలలో భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ఈ సమావేశంలో రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు లు, రైతుసంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదినారాయణ దత్తత గ్రామంలో పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు



సత్యమేవ జయతే - కొత్తగూడెం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి పంచాయతీ మహ్మాద్‌నగర్ గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో మంగళవారం గ్రామంలో సర్వేకు వచ్చిన అధికారులపై గ్రామస్తులు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణ దత్తత గ్రామం మహమ్మద్‌నగర్‌లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడంపై అధికారులను నిలదీశారుఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికార పార్టీ నేతలు చెప్పిన వారికే ఇండ్లు వచ్చినట్లు ఆరోపించారు. ఇప్పటికే ఇండ్లు ఉండి, ఆస్తులున్న వారికే మళ్లీ ఇండ్లు కేటాయించారని, గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇండ్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇండ్లు వచ్చేవరకు గ్రామంలోకి అధికారులను రానీయమని మహిళలు స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే దత్తత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రగడపై అధికార పార్టీ నేతల్లో గుబులు మొదలైంది.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి




సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : ఆపరేషన్ కగార్ నిలిపివేసి, కర్రెగుట్టలో మోహరించిన కేంద్ర సైనిక బలగాలని వెనక్కి పిలిపించాలని కోరుతూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కే ఉమర్లు మాట్లాడుతూ.. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక మావోయిస్టు పార్టీని ఆపరేషన్ కగార్ పేరుతో అంతం చేస్తామని ,మార్చి 2026 నాటికల్లా నక్సల్స్ లేకుండా చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకి ఆదివాసీల ప్రాంతాలలో ఉన్న ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు.

ఆదివాసీ ప్రాంతాల్లో 89 రకాల ఖనిజ సంపద ఉన్నదని వాటిని స్వాధీనపరచుకోవడం కోసం దాడులు, అత్యాచారాలు, ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. 280 కిలోమీటర్ల వైశాల్యం కలిగిన కర్రెగుట్టను టార్గెట్‌గా చేసుకుని సైన్యం జల్లెడ పడుతుందని వారు అన్నారు. తక్షణమే కర్రెగుట్ట కు పోయిన సైన్యాన్ని వెనక్కి పిలిపించాలని, శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని ప్రజాస్వామికంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వల్లోజుల రమేష్,మండల నాయకులు కల్తి నరసింహారావు, ఏనుగు సీతయ్య, కూరాకుల నరసింహారావు, బి.గోపి ఎర్రయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలు

**ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసేలా యువతకు ప్రోత్సాహం**

**"మొబిలిటీ వ్యాలీ పార్క్" భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు**



సత్యమేవ జయతే మోమిన్పేట్తెలంగాణను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మండల పరిధిలోని ఎంకతల గ్రామ పరిధిలా మొబిలిటీ వ్యాలీ పార్క్ భూమి పూజ నిర్వహించరువీటిల్లో ఎంఎస్ఎంఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపరిశ్రమలను ఏర్పాటు చేసేలా తెలంగాణ యువతను ప్రోత్సహిస్తామన్నారు. రూ.44.3 కోట్లతో టీజీఐఐసీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎనకతల గ్రామంలో అభివృద్ధి చేయనున్న "మొబిలిటీ వ్యాలీ పార్క్" కు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 862 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పార్క్ ద్వారా దాదాపు పదివేల మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వాటిని మరింత బలోపేతం చేసేందుకే ప్రత్యేక పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే, కావాలనే కొంత మంది పనిగట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారే ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలోస్పీకర్ ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎంఎల్ఏలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆర్డిఓ ఎంపీడీవో విజయలక్ష్మి తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## 'మన ఊరి పిల్లల్ని- మన బడిలోనే చేర్పించండి'

సత్యమేవ జయతే - మునుగోడు మునుగోడు : మన ఊరి పిల్లల్ని- మన బడిలోనే చేర్పించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మునుగోడు మండలం పిలివెల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు మంగళవారం గ్రామంలో వినూత్న ప్రచారం నిర్వహించారు. ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు పెరిక నరసింహ, కాటేపల్లి లక్ష్మి, నరసయ్య, గేర నరసింహ ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మన ఊరి బడిలోనే పిల్లల్ని చేర్పించాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన, డిజిటల్ బోధన, కంప్యూటర్ విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్, షూస్ అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భారం తగ్గించుకోవాలన్నారు.ఇంగ్లీష్ మీడియంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఉచితంగా బోధిస్తున్నామని, గ్రామస్తులంతా ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా మన ఊరి బడిలోనే తమ పిల్లల్ని చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సమ్మర్ క్యాంప్‌ను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు, వేసవి సెలవులు అయినప్పటికీ ప్రతి రోజు ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, గణితం, ఫిజిక్స్ మొదలైన వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

## ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హల్‌లో మంగళవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరయ్యారు. భూభారతి చట్టాలపై ప్రజలకు రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన కోటగిరి మండలానికి చెందిన రైతులు ధాన్యం కొనుగోలులో ఎకరానికి 80 బస్తాలు మాత్రమే తీసుకోవడం సరికాదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని చైతన్య నగర్ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు గతంలో వ్యవసాయ భూములు లేని రైతులను గుర్తించి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 17 గుంటల భూమిని అందజేశారన్నారు. అయితే రైతు బంధు, రైతు బీమా, భూమి పై రుణాలు వంటివి ప్రభుత్వ పథకాలునోచుకోలేక పోతున్నమని, కావున పట్టాలు అందజేయాలని కోరారు. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, తహసీల్దార్ గంగాధర్, ఇన్‌చార్జి ఎంపీడీవో చందర్, అగ్రికల్చర్ ఆఫీసర్లు నిషిత, రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హంగర్గలో భారీ చోరీ.. బంగారం, బైకు ఎత్తుకెళ్లిన దుండగులు



సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని హంగర్గలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. దుండగులు పలు వస్తువులతో పాటు బైక్‌ను ఎత్తుకెళ్లారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్టి రాములు రాత్రి తన డాబాపై నిద్రించారు. తెల్లవారి లేచి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అవాక్కయ్యారు.

ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తెరిచి ఉండటాన్ని గమనించారు. సుమారు ఐదు తులాల బంగారం, రెండు తులాల వెండితో పాటు ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనం కనిపించలేదు. వెంటనే కోటగిరి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మేనిఫెస్టో మరచి పాలన : పాలడుగు సుధాకర్




సత్యమేవ జయతే - కొత్తగూడెం

కొత్తగూడెం : మల్టి పర్పస్ రద్దు కోసం మే 19 నుండి జరిగే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె, అలాగే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ %అ% వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేశ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %అ% వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టోలో పొందుపరచిన వాగ్దానాలను మరచి పాలన చేస్తున్నారని, మల్టి పర్పస్ రద్దు చేస్తామని, వేతనాలను పెంచుతామని, కార్మికులందరికీ పర్మినెంట్ చేస్తామని హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకపోగా, కార్మికులపై మరిన్ని భారాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోపుతున్నదని విమర్శించారు. ప్రభుత్వం అనేక నిర్బంధాలను ప్రయోగించినా ధైర్యంగా కార్మికులు ఎదుర్కొన్నారని, కార్మికుల ప్రాణాలకు అత్యంత ప్రమాదకారిగా ఉన్న మల్టిపర్పస్ రద్దు చేయాలని అనేక పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా 225 మంది కార్మికుల ప్రాణాలను క్ల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

మల్టి పర్పస్ విధానం రద్దుపై ఇటీవల ప్రజా భవన్ సామూహిక రాయభారం సందర్భంగా నోడల్ ఆఫీఆర్ ఇచ్చిన హామీ మేరకు త్వరలో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మే 19 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకి సిద్దమవుతామని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని, వీటి అమలుకు రంగం సిద్ధమవుతున్నందున మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేసి కార్మిక శక్తి చూపించి, ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు సదానందం, వెంకన్న, దారయ్య, నాగరాజు, మాధవి, వీరమ్మ పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ సులభతరం

## జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి

సత్యమేవ జయతే మోమిన్ పేట్ సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడం ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించడం సులభతరం అవుతుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు మంగళవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మోమిన్ పెట్ మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన 34 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ద్వారా శాంతి భద్రతల పరిరక్షణ ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడం ప్రమాదాలకు కారణాలను గల విశ్లేషించడం సులభతరమని అన్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా నేరాలు నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ సులభతరం అవుతుందని అన్నారు మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కీలకమైన కోడళ్ళు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు సునితమైన ప్రదేశాలు అలాగే పోలీస్ స్టేషన్కు వచ్చి పోయే మార్గాలను పూర్తిగా కవర్ చేసే విధంగా ఈ 34 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు సీసీ కెమెరాలు అన్నిటిని నేరుగా మోమిన్పేట్ పోలీస్ స్టేషన్ లోని కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామని తెలిపారు ఇక్కడ నుండి 24/7 నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఆయన వివరించారు సీసీటీవీ కెమెరాలు నేరస్తులకు ఒక హెచ్చరికగా పనిచేస్తాయని ఏదైనా నేరం జరిగినప్పుడు సంఘటన జరిగిన తీరును గుర్తించడానికి నిందితులను పట్టుకోవడానికి ఇవి అమూల్యమైన సాక్షంగా ఉపయోగపడతాయని అన్నారు దొంగతనాలు దోపిడీలు ఈ వ్ -టీజింగ్ ఆ సాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు ఈ కెమెరాలు ఏర్పాటుతో ప్రజలలో ముఖ్యంగా మహిళలు వృద్ధులు పిల్లలలో భద్రత భావం పెరుగుతుందని రాత్రివేళలో కూడా నిర్భయంగా తిరిగేందుకు ఆస్కారం కలుగుతుందని అన్నారు సీసీటీవీ మెగా వ్యవస్థ పోలీసుల పనితీరులో పారదర్శకతను పెంచుతుందని ప్రజలకు జవాబుజారిగా సేవలు అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని నేను సైతం స్ఫూర్తితో ప్రజలు స్వచ్ఛంద ంగా తమ ఇల్లు వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అనుమానాస్పద వ్యక్తుల సంఘటన గురించి పోలీసులకు తక్షణమే సమాచారం అందించాలని ఎస్పీ నారాయణరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు పోలీస్ శాఖను ఆధునికరించడంలో భాగంగా సాంకేతికము విస్తృతంగా





వినియోగిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక సాధనాలను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు మెరుగైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎస్పీ ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మోమిన్పేట్ సిఐ వెంకట్ మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ ఇతర పోలీస్ సిబ్బంది స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు.

అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు.

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూలి ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి,



జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు.రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం.

జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.

జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ ఆశయ సాధనలో....

### మే 7న అంబేద్కర్ 12 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ.

### నవాబ్ పేట్ మండలంలో గోడపత్రికలను విడుదల చేసిన దళిత సంఘాల నాయకులు.







. సత్య మేవ జయతే.వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ గోడల పోస్టర్ ను మంగళవారం నాడు నవాబ్ పేట్ మండల కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ను విడుదల చేశారు .వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో 12 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మే 7న ఘనంగా ఆవిష్కరించనున్నారు. అంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు దళిత సంఘాల నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

అందరూ ఆహ్వానితులే.. దళిత సంఘాల నాయకులు

అణగారిన వర్గాలకు బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు రూపం అని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమ సమాజాన్ని నిర్మించిందని, అంబేద్కర్ వారసులుగా అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో మరి ఎక్కడలేని విధంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రూపొందించారు. భావితరాలకు అంబేద్కర్ ఆశలను అందించే విధంగా నిర్మాణం చేశారు. బడుగు బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత బి ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందని దళిత సంఘాల నాయకులు అన్నారు. 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని మే 7న వికారాబాద్ లో ఘనంగా ఆవిష్కరించనున్న శుభ సందర్భంలో ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ పి. ప్రావీణ్య



సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : భద్రకాళి చెరువు పూడికతీత పనులు మరింత వేగవంతంగా సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూడికతీత మట్టిని డంపింగ్ చేసేందుకు ప్రతిపాదిత డంపింగ్ స్థలాలను కలెక్టర్లు అధికారులు పరిశీలించారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో ఇరు జిల్లాల కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా బ్లాకుల వారీగా మట్టిని తీసి బయటకు పంపించాలన్నారు. గడువులోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి, హనుమకొండ,వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ శంకర్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, అధికారులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి : జిల్లపల్లి సుధాకర్

సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : మహాత్మా జ్యోతీరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్, కాన్షిరాం, బహుజన మహనీయుల జయంతి ఉత్సవాలను సా. 5.30 గంటలకు సమయ్య నగర్ లో నిర్వహిస్తున్నట్లు మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ సమ్మయ్యనగర్ కన్వీనర్ జిల్లపల్లి సుధాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో పోస్టర్లు ఆవిష్కరించారు. ఆ మహనీయులు సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికారం, కుల నిర్మూలన అనే ఆశయాల కోసం తమ జీవితాలను అంకితం చేశారన్నారు. వారి జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఎమ్మెల్సీ ప్రజా గాయకుడు గోరెటి వెంకన్న పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిలుకర శ్రీనివాస్, డెంగు దామోదర్, రావుల నరసింహ, జిలుకర స్వామి, రావుల వెంకన్న, గుర్రం బాబు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో మిల్లర్ల మోసం.. ధాన్యం తగలబెట్టి రైతుల నిరసన

సత్యమేవ జయతే - కల్వకుర్తి

కల్వకుర్తి : ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని మిల్లర్లు తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారు. ఒక క్వింటాలు వరి ధాన్యానికి దాదాపుగా 8 నుంచి 10 కిలోల తరుగు తీయడంతో అన్న దాతలకు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి రైతులను మోసం చేయడం పట్ల రైతులు రోడ్డెక్కి నిరసన చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మిల్లర్ల దోపిడీ, ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు మిల్లర్ల దోపిడీని ఖండిస్తూ ఆర్డీఓ కార్యాలయం నుండి పాలమూరు చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. ధాన్యాన్ని రోడ్డుపై పారబోశారు. మిల్లర్లు రైతులను దారుణంగా మోసం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకో వడంలేదని ఆరోపించారు.ఒక క్వింటాలుకి ఎనిమిది నుంచి 10 కిలోల వరకు తరుగు తీయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ పొలం వద్దకు వచ్చి కొనుగోలు చేశారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల



ప్రభుత్వం అంటూ రైతు సంక్షేమ ప్రభుత్వం అంటూగొప్పలు చెప్పుకోవడమే కానీ క్షేత్రస్థాయిలో లేదని విమర్శించారు. అనంతరం మిల్లర్లు తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయంలో అధికారికి వినతి పత్రాన్ని అందించారు.

# మన ఊరి పిల్లల్ని- మన బడిలోనే చేర్పించండి'

సత్యమేవ జయతే - మునుగోడు

మునుగోడు : మన ఊరి పిల్లల్ని- మన బడిలోనే చేర్పించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మునుగోడు మండలం పిలివెల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు మంగళవారం గ్రామంలో వినూత్న ప్రచారం నిర్వహించారు. ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు పెరిక నరసింహ, కాటేపల్లి లక్ష్మి, నరసయ్య, గేర నరసింహ ప్రైవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మన ఊరి బడిలోనే పిల్లల్ని చేర్పించాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన, డిజిటల్ బోధన, కంప్యూటర్ విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్, షూస్ అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భారం తగ్గించుకోవాలన్నారు.

ఇంగ్లీష్ మీడియంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు ఉచితంగా బోధిస్తున్నామని, గ్రామస్తులంతా ప్రైవేట్ పాఠశాలలకు



పంపించకుండా మన ఊరి బడిలోనే తమ పిల్లల్ని చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సమ్మర్ క్యాంప్‌ను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు, వేసవి సెలవులు అయినప్పటికీ ప్రతి రోజు ఇద్దరు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, గణితం, ఫిజిక్స్ మొదలైన వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.

# మార్పులు చేర్పులకు భూ భారతిలో అవకాశం : కలెక్టర్ తేజస్ నంద్‌లాల్

సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : ధరణిలో మార్పులు చేర్పులకు అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో అవకాశం ఉందని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టం భూ భారతితో రైతుల సమస్యలన్నీ తీరిపోతాయని తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

రైతుకు, రైతు కుటుంబానికి భూమి ఆధారమని అట్టి భూమి వివరాలు పట్టా పుస్తకంలో సరిగ్గా నమోదు లేకపోతే ఎన్నో సమస్యలు ఉత్పన్నమౌతున్నట్లు తెలిపారు. త్వరలోనే గ్రామ పరిపాలన అధికారులు అన్ని పంచాయతీలకు నియామకం కానున్నట్లు చెప్పారు. గతంలో సాదాబైనామాలు, భూముల రెగ్యులేషన్ కాలేదని, కానీ ఇప్పుడు ఆ ప్రక్రియకు భూభారతిలో అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, తాసీల్దార్ వద్ద కాకుంటే ఆర్డీఓ స్థాయిలో అప్పీల్‌కు వెళ్లవచ్చు అన్నారు.

ప్రతి వ్యక్తికి ఆధార్ ఉన్నట్టుగానే ప్రతి భూమికి భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతుల సందేహాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దరావత్ వీరన్ననాయక్, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, ఏఓ వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.. ఏఐటీయూసీ డిమాండ్




సత్యమేవ జయతే - రామాయంపేట

రామాయంపేట : కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులు రోడ్డున పడే విధంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలను తమ చుట్టాలుగా మార్చవద్దన్నారు ఏఐటీయూసీ మెదక్ జిల్లా కార్యదర్శి అయ్యవారి లక్ష్మన్. రామాయంపేట పట్టణంలో మేడే 139వ కరపత్రాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఇవాళ పట్టణంలోని హమాలీ, తాపీ మేస్త్రీల సంఘం కార్మికులు ఏఐటీయూసీ మెదక్ జిల్లా కార్యదర్శి అయ్యవారి లక్ష్మన్ అధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం అయ్యవారి లక్ష్మన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హమాలీలకు తగిన పనికి తగిన కూలీ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులు రోడ్డున పడే విధంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలను తమ చుట్టాలుగా మార్చవద్దన్నారు. 56 సంవత్సరాల వయస్సు దాటిన వారికి ప్రభుత్వం నెలకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాళం బాలాగౌడ్, శ్రీశైలం, అల్లాడి రాములు, రాజేష్, యాదగిరి, వెంకటేశ్, సరుగు సిద్దరాములు, మర్కు రాములు, భిక్షపతి, శ్రీనివాస్, స్వామి, మద్దూరి రాజు, లింగం తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ఆదినారాయణ దత్తత గ్రామంలో పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు



సత్యమేవ జయతే - కొత్తగూడెం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో మంగళవారం గ్రామంలో సర్వేకు వచ్చిన అధికారులపై గ్రామస్తులు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణ దత్తత గ్రామం మహమ్మద్‌నగర్‌లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాకపోవడంపై అధికారులను నిలదీశారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికార పార్టీ నేతలు చెప్పిన వారికే ఇండ్లు వచ్చినట్లు ఆరోపించారు. ఇప్పటికే ఇండ్లు ఉండి, ఆస్తులున్న వారికే మళ్లీ ఇండ్లు కేటాయించారని, గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇండ్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇండ్లు వచ్చేవరకు గ్రామంలోకి అధికారులను రానీయమని మహిళలు స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే దత్తత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రగడపై అధికార పార్టీ నేతల్లో గుబులు మొదలైంది.

# బొలెరో వాహనం ఢీకొని ఇద్దరు నర్సింగ్ విద్యార్థులు మృతి , మరో విద్యార్థికి తీవ్ర గాయాలు







సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల పైకి ఓ బొలెరో వాహనం దూసుకెళ్లడంతో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందగా మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన జిల్లాలో కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కాలేజీ ముగించుకొని గద్వాల -ఎర్రవల్లి రహదారిపై జిల్లా కేంద్రంలోని మహేంద్ర షోరూం ఎదుట మనిషా శ్రీ, మానస, ప్రణతి నిలబడి ఉన్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో మనిషా శ్రీ, మానస అక్కడికక్కడే మృతి చెందారు.

ప్రణతి అనే విద్యార్థినికి తీవ్ర గాయాలు కాగా గద్వాల జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. అలాగే అక్కడే పానిపూరి బండిని ఢీకొట్టడంతో అక్కడ నిలుచున్న ఓ బాలుడు పై ఆయిల్ పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, మనిషా శ్రీది వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రాయిపల్లి, మహేశ్వరిది మక్తల్ తాలూకా లింగంపల్లి గ్రామం, గాయపడిన ప్రణతిది భువనగిరిగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి . కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు సందర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

# రద్దయిన మద్యం టెండర్లను పారదర్శకంగా చేపట్టాం : దేవసహాయం



సత్యమేవ జయతే - అచ్చంపేటఅచ్చంపేట : రద్దయిన మద్యం దుకాణల కేటాయింపు ప్రక్రియను లక్కీ డ్రా పద్ధతిన పూర్తి పారదర్శకంగా నిర్వహించామని జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని మద్యం దుకాణలను సంబంధించి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి గాయత్రి, జిల్లా అదనపు కలెక్టర్ దేవసహాయం, ఆధ్వర్యంలో రద్దయిన బార్ల కేటాయింపును లాటరీ పద్దతిన కేటాయించారు.

ఈ సందర్భంగా దేవసహాయం మాట్లాడుతూ అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని రద్దయిన రెండు మద్యం దుకాణాలకు గాను18 దరఖాస్తులు వచ్చాయి అని తెలిపినారు. బార్ల కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తి పారదర్శకంగా నిర్వహించామన్నారు. వనపర్తికి చెందిన రాజేష్ రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ఆనంద్ రెడ్డి టెండర్లను దక్కించుకున్నారని అయన తెలిపారు.

సత్యమేవ జయతే



# కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.. ధాన్యం తూకం మరిచారు.. అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం..



సత్యమేవ జయతే - మెదక్

మెదక్ : గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాన్యం తూకం వేయడంలో అధికారుల నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వెల్దుర్తి మండలంలోని ఉప్పు లింగాపూర్ రైతులు వెల్దుర్తి- మెదక్ ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఉప్పు లింగాపూర్‌లో అధికారులు ఈనెల 17న కొనుగోలు కేంద్రం ప్రారంభించారని, అంతకు ముందు సుమారు 20 రోజుల నుంచి వరి కోతలు ప్రారంభమై కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులు పోశామని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించినా ధాన్యం తూకం వేయకపోవడంతో అకాల వర్షాలు ఈదురు గాలులతో ధాన్యం తడిసి ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తూకం ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన ప్రాథమిక సహకార సంఘం అధికారులు, సిబ్బందిని వేడుకున్నా హమాలీలు రావడం లేదని తెలిపారన్నారు.

దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద పోసుకొని ధాన్యం రాశులు అరిగోస పడుతున్నామని చెప్పారు. సోమవారం రాత్రి గ్రామానికి వచ్చిన హమాలీలను పీఏసీఎస్ సిబ్బంది బండ పోసానిపల్లికి తరలించారు. ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని సహకార సంఘం సిబ్బందిని కోరినా స్పందించలేదన్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించామన్నారు. విషయం తెలుసుకున్న సహకార సంఘం సిబ్బంది, పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. అధికారులతో మాట్లాడి హమాలీలను వెనక్కి రప్పించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

# కంకర వేశారు.. రోడ్డు మరిచారు.. అర్ధాంతరంగా నిలిచిన మేడిపల్లి- యాచారం రోడ్డు విస్తరణ పనులు



సత్యమేవ జయతే - మేడిపల్లి-యాచారం

మేడిపల్లి-యాచారం : యాచారం నుంచి మేడిపల్లి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సుమారు రూ. 5.5 కోట్ల పంచాయతీ నిధులతో రోడ్డు వెడల్పు చేసి బీటీ వేసేందుకు శ్రీకారం చుట్టారు. దీనికోసం గత మార్చిలో రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా అదనంగా మూడు ఫీట్లు పెంచేందుకు పనులు చేపట్టారు. జేసీబీతో చదును చేసి కంకర వేసి వదిలేశారు. మార్చి నెలలో ప్రారంభించిన పని మే నెల వస్తున్నా పూర్తి కాకపోవడం గమనార్హం.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే పనులు అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు పలువురు అంటున్నారు. యాచారం నుంచి మేడిపల్లి వరకు వాహనాల రద్దీ అధికంగా ఉండటం, పైగా రోడ్డు వన్‌వే తో ఇరుకుగా ఉండటంతో ప్రజల అభ్యర్థన మేరకు 5 కిలో మీటర్ల మేర రోడ్డును వెడల్పు చేసే పక్రియను చేపట్టారు. కానీ ప్రస్తుతం రూ.50 లక్షల నిధులతో యాచారం నుంచి ఇందన్ గ్యాస్ గోదాం వరకే రోడ్డుకు ఇరువైపులా కంకర వేసి వదిలేశారు. సుమారు మరో 4 కిలో మీటర్లకు గానూ రోడ్డు విసర్తరణ పనులను నేటికి ప్రారంభం చేయలేదు. దీంతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై ప్రజలు, ప్రయాణికులు మండిపడుతున్నారు. పని ప్రారంభించి రెండు నెలలు గడిచినా ఎక్కడి పనులు అక్కడే ఉండటంతో ప్రభుత్వంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికే ఈరోడ్డు అక్కడక్కడ గుంతలమయంగా మారడంతో ఆటో డ్రైవర్లు మట్టి పోసుకొని తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు.

బీటీ రోడ్డు వేస్తే తమ కష్టాలు తీరుతాయనున్నకున్న వాహనదారుల కల కలగానే మిగిలిపోతున్నది. పైగా ఈ రోడ్డు యాచారం నాగార్జున సాగర్ రహదారి నుంచి గాండ్లగూడ, మల్కీజ్‌గూడ, మేడిపల్లితో పాటు అటు చరికొండ, ముద్విన్ గ్రామాల నుంచి శ్రీశైలం హైవేను కలుస్తుంది. ఇటు నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలతో మీర్‌ఖాన్‌పేట మీదుగా కందుకూరుకు లింకు రోడ్డుగా ఉన్నది. మరో వైపు తక్కళ్లపల్లి మీదుగా మాల్ వైపు వెళ్తుంది. దీంతో నిత్యం వందలాది వాహనాలతో ఎంతో రద్దీగా ఉండే ఈ రోడ్డు పనులు నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. రోడ్డు తవ్వి కంకర వేయడంతో నరకం చవిచూస్తున్నామని, వాహనాలు నడిపేందుకు కష్టాలు రెట్టింపయ్యాయని వాపోతున్నారు. అప్పుడప్పుడు ముఖ్యంగా రాత్రిపూట బైకులు అదుపుతప్పి కింద పడి గాయాలపాలవుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డు అలాగే ఉన్న బాగుండేదని, వెడల్పు పేరుతో తవ్వి కంకర వేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతన్నారు.

రోడ్డు పనులను వేగవంతం చేయాలి: పొద్దుటూరి రవీందర్

యాచారం-మేడిపల్లి రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్లు వెంటనే నిర్లక్ష్యం వీడాలి. ముందుగా యాచారం నుంచి 5కిలో మీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు ఫీట్ల వెడల్పును విస్తరించాలి.అనంతరం బీటి రోడ్డు వేయాలి. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా రోడ్డు పనులు నత్తనడకన కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. రోడ్డు పనులు నిలిచి పోవడంతో ప్రయాణికులు, వాహనదారులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి నాన్యతతో కూడిన రోడ్డును వేయించాలి. రోడ్డు పనులను వేగవంతం చేయకపోతే ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చేసేందుకు సిద్దంగా ఉన్నారు. రోడ్డు నిర్మాణంపై స్థానిక ఎమ్మెల్యే తగిన చొరవ తీసుకొని పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు కృషి చేయాలి. పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వ్యవహరిస్తే ఆందోళనలు తప్పవు.

# జామియా మిలియాలో సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ అందిస్తున్న యూపీఎస్సీ సివిల్స్ -2026 ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ పొందేందుకు విశ్వవిద్యాలయం అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ అర్హత పరీక్షలో మెరిట్ సాధించిన వారికి ఏడాది పాటు ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. యూపీఎస్సీ ఈ ఏడాది ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో జామియా మిలియాలో శిక్షణ పొందిన 32 మంది అభ్యర్థులు సత్తా చాటినట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https://admission.jmi.ac.in వెబ్‌సైట్ నందు రూ.1,200 పరీక్ష రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# నిరంతరం ప్రజల్లో ఉంటేనే గుర్తింపు లభిస్తుంది : మంత్రి సీతక్క




సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : ధరణిలో మార్పులు చేర్పులకు అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో అవకాశం ఉందని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టం భూ భారతితో రైతుల సమస్యలన్నీ తీరిపోతాయని తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

రైతుకు, రైతు కుటుంబానికి భూమి ఆధారమని అట్టి భూమి వివరాలు పట్టా పుస్తకంలో సరిగ్గా నమోదు లేకపోతే ఎన్నో సమస్యలు ఉత్పన్నమౌతున్నట్లు తెలిపారు. త్వరలోనే గ్రామ పరిపాలన అధికారులు అన్ని పంచాయతీలకు నియామకం కానున్నట్లు చెప్పారు. గతంలో సాదాబైనామాలు, భూముల రెగ్యులేషన్ కాలేదని, కానీ ఇప్పుడు ఆ ప్రక్రియకు భూభారతిలో అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పిల్ వ్యవస్థ ఉందని, తాసీల్దార్ వద్ద కాకుంటే ఆర్డీఓ స్థాయిలో అప్పీల్‌కు వెళ్లవచ్చు అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ ఉన్నట్టుగానే ప్రతి భూమికి భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతుల సందేహాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దరావత్ వీరన్ననాయక్, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, ఏఓ వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నెలసరి సరిగ్గా రాని మహిళలు ఈ డైట్‌ను ఫాలో అయితే మంచిది..

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

పూర్వం స్త్రీలకు హార్మోన్ల సమస్యలు అంతగా ఉండేవి కావు. ఒక్కొక్కరు గంపెడు మంది పిల్లలను సహజసిద్ధంగా ప్రసవించేవారు. కానీ ఇప్పటి తరం వారు తీవ్రమైన హార్మోన్ల సమస్యలతో బాధపడుతున్నారు. నెలసరి సరిగ్గా రావడం లేదు. దీంతో సంతాన లోపం సమస్య మహిళల్లో పెరుగుతోంది. అలాగే చాలా లేటు వయస్సులో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. దీనికి తోడు పని ఒత్తిడి, ఆహారం వంటి అనేక కారణాల వల్ల మహిళలలో హార్మోన్ల సమస్య ఏర్పడి నెలసరి సరిగ్గా రావడం లేదు. దీనికి తోడు పీసీవోడీ వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇవన్నీ సంతానం కలిగేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీని వల్ల చాలా మంది మహిళలు తమకు సంతానం కలగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళల్లో వచ్చే ఈ హార్మోన్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.



కారణాలు..

ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు థైరాయిడ్ సమస్య వస్తోంది. యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలు థైరాయిడ్ బారిన పడుతున్నారు. ఇది అలాగే కొనసాగుతుండడం వల్ల వారి సంతాన జీవితంపై ప్రభావం చూపిస్తోంది. దీంతో నెలసరి సరిగ్గా రావడం లేదు. అలాగే చాలా మంది ఆహారం, ఇతర కారణాల వల్ల అధిక బరువుతో బాధఫడుతున్నారు. ఇది కూడా హార్మోన్ల సమస్యకు కారణమవుతోంది. పీసీవోఎస్ ఉన్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. చాలా మంది మహిళలు పీసీవోఎస్ కారణంగా సంతానాన్ని పొందలేకపోతున్నారు. అయితే ఈ సమస్యలు ఉన్న మహిళలు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. వారు తగు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించి అందుకు అనుగుణంగా మందులను రాస్తారు.

ఆహారం ముఖ్యం..

వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ మహిళలు జాగ్రత్తలు పాటించాలి. కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను, తియ్యని లేదా నూనె పదార్థాలను తినకూడదు. ఇవి బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో మందులను వాడి కూడా ప్రయోజనం ఉండదు. హార్మోన్ల సమస్యలు తగ్గవు. కనుక ఆహారం విషయంలో కచ్చితంగా నియమాలను పాటించాలి. అలాగే నెలసరి సరిగ్గా వచ్చేందుకు గాను అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలను వారంలో కనీసం 3 సార్లు తినాలి. రోజూ ఏవైనా రెండు మూడు రకాల పండ్లను తింటుండాలి. తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చియా సీడ్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవన్నీ మహిళల్లో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

శారీరక శ్రమ ఉండాలి..

పనిచేసే మహిళలు అయితే కచ్చితంగా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కచ్చితంగా రోజూ 30 నిమిషాల పాటు కనీసం వాకింగ్ అయినా చేయాలి. ఇంటి పట్టున ఉండే మహిళలు ఇంట్లో పని మనుషులను పెట్టుకోకుండా తమ పనులను తామే చేసుకుంటే మేలు. దీంతో చాలా వరకు శారీరక వ్యాయామం జరుగుతుంది. ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. అలాగే థైరాయిడ్ ఉన్న మహిళలు కచ్చితంగా రోజూ డాక్టర్ సూచించినట్లుగా మందులను వాడాలి. థైరాయిడ్ మెడిసిన్‌ను వాడడం ఎట్టి పరిస్థితిలోనూ ఆపకూడదు. డాక్టర్ చెబితే తప్ప ఆ మందులను వాడడం మానేయకూడదు. ఇలా అన్ని రకాల సూచనలు పాటిస్తూ డైట్‌ను ఫాలో అయితే కచ్చితంగా మహిళల్లో ఉండే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వస్తుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి.. ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..

తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి.. ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



తయారీ ఇలా..

నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

రోగ నిరోధక శక్తికి..

తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్నవారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరతిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

జీర్ణ సమస్యలకు..

తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# జన్యు సమస్యలపై పోరాటం



షాలిని కేడియా.. ముంబైకి చెందిన ఆరోగ్య ఉద్యమకారిణి. ఫ్రాజల్ ఎక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు. తనో ఏకవ్యక్తి సైన్యం. నివాస సముదాయాల దగ్గరికి వెళ్లి.. మైకు పట్టుకుని నిలబడతారు. తాను చెప్పే మాటలు ఆలకించమని అభ్యర్థిస్తారు. 'ఎవరికి తెలుసు? మూడున్నర వేలమందిలో మీ బాబు ఒకడు కావచ్చు. నాలుగువేల మందిలో మీ పాప ఒకరు కావచ్చు. ఫ్రాజల్ ఎక్స్ సిండ్రోమ్ ఎవరినైనా బాధించొచ్చు. ఆ లక్షణాలు తెలిస్తే.. చికిత్స సులభమే' అని మొదలుపెడతారు. అప్పటికే జనం గుమిగూడి ఉంటారు. చిట్టచివరి వ్యక్తి సందేహాన్ని కూడా తీర్చేశాకే అక్కడి నుంచి కదులుతారు షాలిని. ఆన్‌లైన్‌లోనూ ఆమె చురుగ్గా ఉంటారు. ప్రతి సామాజిక మాధ్యమాన్నీ సద్వినియోగం చేసుకుంటారు. ప్రెగ్నెన్సీ సమయంలో డీఎన్ఏ పరీక్ష చేయించడం ద్వారా ఫ్రాజల్ ఎక్స్ సిండ్రోమ్ బయటపడుతుంది. ఇదో జన్యుపరమైన రుగ్మత. దీనివల్ల పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తుంది. ముద్దముద్దగా మాట్లాడతారు. బెరుకు బెరుకుగా ఉంటారు. ఇట్టే కోపం, ఏడుపు వచ్చేస్తాయి. తానే స్వయంగా ఓ పన్నెండువేల మందికి పరీక్షలు చేయించారు శాలిని. ముప్పై రెండు సంవత్సరాల క్రితం శాస్త్రవేత్తలు ఈ జన్యు సమస్యను గుర్తించారు.

# చాంపియన్ సావిత్రి



ఆమె మైదానంలో కాలుపెడితే.. మూడు క్రీడల చాంపియన్. ఒడ్డున నిలబడి తీర్పు చెబితే తిరుగులేని అంపైర్. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని గుర్తించడంలో కిటుకు తెలిసినఫిజికల్ డైరెక్టర్. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలెజి ఫిజికల్ డైరెక్టర్ కొత్త సావిత్రి.. ఆటలే ఆలంబనగా అనేకమంది విద్యార్థినుల జీవితాలు మార్చారు.ఆమె రాకెట్ పడితే ప్రత్యర్థులకు చెమటలే. సింగిల్.. డబుల్స్.. మిక్స్‌డ్ డబుల్స్.. ఫార్మాట్ ఏదైనా సక్సెస్ మాత్రం కొత్త సావిత్రిదే. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు సావిత్రి. యాభై ఆరేండ్ల నడి వయసు ఆమెకు అవరోధమే కాదు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి మహిళా జూనియర్ కాలేజీలో ఉద్యోగంలో చేరిన సావిత్రి.. అక్కడే డిగ్రీ కాలేజీ పీడీగా ప్రమోషన్ పొందారు. తనకు బాల్యం నుంచీ ఆటలంటే ఇష్టం. మూడు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించారు.షటిల్, బ్యాడ్మింటన్,టెన్నిస్‌లో ఎన్నో పతకాలు సాధించారు. ఇతర దేశాల్లో కూడా సత్తా చాటారు. భర్త సుధాకర్‌రెడ్డి షటిల్ కోచ్ కావడం తనకు కలిసొచ్చిన అంశం. టర్కీ, డెన్మార్క్, దుబాయ్, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా.. క్రీడాకారిణిగా సావిత్రి తిరగని దేశం లేదు. ఆడని మైదానం లేదు. తన సర్వీసులో.. ఏకంగా ఐదు వేల మంది విద్యార్థినులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించారు. ఆ జాబితాలో.. పాల్వంచ కస్తూర్బాగాంధీ కాలేజీ ప్రిన్సిపల్ తులసి కూడా ఉన్నారు.తొలి లేడీ అంపైర్‌జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు రిఫరీ ఉండాల్సిందే. వారినే అంపైర్ అనీ అంటాం. రిఫరీ ఎంపికకు ఓ పరీక్ష ఉంటుంది. సావిత్రి ఆ వడపోతలో ఉత్తీర్ణత సాధించి.. రాష్ట్రంలోనే తొలి మహిళా రిఫరీగా నియమితులయ్యారు. గత ఏడాది.. గోవాలో జరిగిన షటిల్ టోర్నమెంట్‌లో చాంపియన్‌షిప్ కూడా సాధించారు సావిత్రి. సింగరేణి కాలేజీ ఆట మైదానం ఉదయం, సాయంత్రం విద్యార్థులతో కళకళలాడుతూ ఉంటుందంటే.. అదంతా సావిత్రి చొరవే. ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, సానబట్టి, రత్నాల్లా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. 'నాకు చాంపియన్‌షిప్ రావడం కంటే.. నా కాలేజీలో చదువుకున్న పిల్లలకు మంచి మంచి ఉద్యోగాలు రావడమే ఎక్కువ సంతోషంకలిగిస్తున్నది. ఈ రూపంలో ఎంతోమంది అమ్మాయిల జీవితాల్ని మార్చగలిగినందుకు సంతోషంగా ఉంది. నాకు చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టం. అందుకే మూడు ఆటల్లో చాంపియన్‌షిప్ సాధించాను' అని చెబుతారు ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి.

# లండన్‌లో.. ఇండియన్ ఫ్యాషన్ గురు!





అనుభవాన్ని మించిన బిజినెస్ ఐడియా ఉండదేమో. అప్పటికి ఆష్నీ షాకు ఇరవై నిండాయి. లండన్‌లో ఫిల్మ్ మేకింగ్ చదువుతున్నది. అంతలోనే తన పెండ్లి కుదిరింది. 'షాపింగ్ కోసం ఇండియా వెళ్లడం ఎందుకు? ఇక్కడే కొనేద్దాం' అనుకుంది. కానీ లండన్ వీధులన్నీ తిరిగినా భారతీయ డిజైనర్ వస్త్రాలు కనిపించలేదు. దీంతో ముంబై విమానం ఎక్కాల్సి వచ్చింది.

ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ కంపెనీ.. సబ్యసాచి స్టోర్‌లో షాపింగ్ చేయాల్సి వచ్చింది. వివాహ వేడుకలు పూర్తికాగానే ఆమె చేసిన మొదటి పని.. లండన్‌లోని నాటింగ్ హిల్స్ ప్రాంతంలో ఆష్నీ అండ్ కో పేరుతో ఇండియన్ బ్రైడల్ బొటిక్ ప్రారంభించడం. తొలి రోజుల్లో చాలా ఇబ్బందులే పడింది.

ఆత్మవిశ్వాసంతో ప్రతి సవాలునూ ఎదుర్కొంది. మొత్తానికి వ్యాపారంలో నిలదొక్కుకుంది. ఇప్పుడు, తాను తొలుత షాపింగ్ చేసిన ముంబై మహానగర వీధుల్లోనూ ఆష్నీ అండ్ కో బొటిక్ తెరిచింది. నయాపైసా అప్పు చేయకుండా.. వ్యాపారాన్ని ప్రారంభించడం, విస్తరించడం తన ప్రత్యేకత.

# భారతమాతకు జేజేలు!



ఒకప్పుడు అది కరువు ప్రాంతం. ఏ ఉపాధీ ఉండేది కాదు. అలాంటి పరిస్థితులలో మహిళలంతా కలిసి తమ గెలుపు కథను తామే రాసుకున్నారు. కష్టపడి సంపాదించే ప్రతి రూపాయినీ జాగ్రత్తగాపొదుపు చేసుకోవడమే ఆర్థిక సాధికారతకు మార్గమని భావించారు.ఆ లక్ష్య సాధనలో భాగంగా.. భారతమాత మండల మహిళా సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారు. ఆ పరివారమే ఇప్పుడు దేశవ్యాప్తంగా 337 సంఘాలతో పోటీపడి ఉత్తమ మహిళా సమాఖ్య పురస్కారానికి ఎంపికైంది.

భీమదేవరపల్లి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత హనుమకొండ జిల్లాలో ఉంది. అప్పట్లో ఇక్కడ కరువు రాజ్యమేలేది. దీంతో ప్రతి ఇల్లూ ఓ అప్పుల కుప్పగా మారింది. స్థానికంగా ఉపాధి అవకాశాలూ నామ మాత్రమే. దీంతో పిల్లల్ని చదివించలేని పరిస్థితి. ఆడపిల్లలకు పెండ్లి చేయలేని పేదరికం. ఈ సమస్యకు పరిష్కారం వెతకడానికి మహిళలు నడుం బిగించారు. భీమదేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో స్వయం సహాయ సంఘం(ఎస్‌హెచ్‌జీ)గా ఏర్పడ్డారు. గ్రామంలోని గ్రూపులన్నీ కలిసి గ్రామ సమాఖ్యగా%ొ% గ్రామ సమాఖ్యలన్నీ కలిసి 'భారతమాత మండల మహిళా సమాఖ్య'గా రూపుదాల్చాయి. ఒక్కో స్వయం సహాయక సంఘంలో 10 నుంచి 19 మంది సభ్యులు ఉంటారు. ఐదొందల మందితో మొదలైన భారతమాత మండల సమాఖ్య బలగం ఇప్పుడు ఆరువేలు దాటింది. 1139 ఎస్‌హెచ్‌జీలు, 49 గ్రామ సంఘాలుగా విస్తరించింది. సంఘం ఏర్పడిన తొలిదశలోనే.. ప్రతి సభ్యురాలు రోజుకు ఒక రూపాయి చొప్పున నెలకు రూ. 30 పొదుపు చేయడం తప్పనిసరి చేశారు. అందులో ప్రతిపైసా సమర్థంగా వినియోగించుకున్నారు. అవసరం ఉన్న మహిళలకు రుణంగా ఇచ్చారు. అప్పు తీసుకున్నవారు ఆ మొత్తాన్ని వ్యవసాయానికి, పిల్లల చదువులకు వినియోగించారు. క్రమంగా స్వయం ఉపాధివైపూఅడుగులు వేశారు. పాడి పరిశ్రమ, పిండి గిర్ని, కూరగాయల సాగు, టైలరింగ్, నూనె మిల్లు నిర్వహణ.. ఇలా ఆసక్తి ఉన్న వ్యాపార మార్గాన్ని ఎంచుకున్నారు. అందులో విజయం సాధించారు. నాలుగురాళ్లు వెనకేసుకున్నారు. కుటుంబానికి అండగా నిలిచారు.

**ఆర్థిక సాధికారత..** పొదుపు సంఘాలు ఏర్పడిన కొత్తలో ఒక్కో గ్రూపునకు రూ.15 వేల బ్యాంకు రుణానికి మాత్రమే అర్హత ఉండేది. ఇప్పుడు ఆ మొత్తం సగటున రూ.23 లక్షలకు చేరింది. ఒక్కో సభ్యురాలికి సగటున కనీసం రూ.2 లక్షల బ్యాంకులోను అర్హత వచ్చింది. ప్రతి సంఘంలో మొదట్లో రూ.25 వేల కార్పస్ ఉండేది. ఇప్పుడది రూ.5 లక్షలకు చేరింది. ఎలాంటి గ్యారంటీ లేకుండా ప్రతి సంఘానికి రూ.22 వేల వరకు లోన్లు ఇస్తున్నాయి బ్యాంకులు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాల సదుపాయాన్ని కల్పించింది.దాన్నీ వినియోగించుకుంటున్నారు. రుణాల తిరిగి చెల్లింపు కూడా నూటికి నూరు శాతమే. సంఘాల ఆర్థిక నిర్వహణ పక్కాగా ఉంది.అన్ని వివరాలు డిజిటలైజ్ చేయడంతో ఈ సమాఖ్యకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సంఘాలు అందించిన పెట్టుబడితో లాభదాయకమైన పంటలు పండిస్తూ రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతంఅవుతున్నాయి. సమాఖ్య ఆధ్వర్యంలో.. 28 రైతు ఉత్పత్తి సంఘాలు, ఐదు పాడి ఉత్పత్తి సంఘాలు ఏర్పడ్డాయి. రెండు వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో 70 శాతం ప్రజలు పేదరికంలో ఉండేవారు. తాజా నివేదిక ప్రకారం ఇది 40 శాతం లోపే ఉన్నది.మహిళల చొరవతో సాధించిన అద్భుత విజయం ఇది. కాబట్టే నాబార్డ్, ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా అందించే జాతీయ పురస్కారం దక్కింది. ఈ ఘనత కోసం 337 సంఘాలు తీవ్రంగా పోటీపడ్డాయి.

**అందరి సహకారంతో..** గతంలో పైసల కోసం అనేక కష్టాలు పడ్డాం. మా మండలంలో కూలీ కూడ సక్కగా దొరక్క పోయేది. అందుకే మేం పొదుపు చేసుకునే ఆలోచన చేసినం. అందరి కష్టంతో మా సమాఖ్య ఆర్థికంగా బల పడింది. ప్రతి మహిళకూ ఈ లాభాలు దక్కుతున్నాయి. సభ్యుల కృషి, ప్రభుత్వ చొరవ, అధికారుల తోడ్పాటుతోమా సమాఖ్య జాతీయ అవార్డుకు ఎంపికైంది.

**పోలు రజిత, సమాఖ్య అధ్యక్షురాలు**

**సంతోషంగా ఉంది..** క్రమం తప్పకుండా రుణాలు తిరిగి చెల్లిస్తున్నాం. అధికారుల సూచనతో అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. మా సభ్యుల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టాం.

# లక్కే.. లక్క గాజులు!







కుటుంబానికి అండగా నిలవాలనే ఆలోచన.. ఓ స్టార్టప్ ఏర్పాటుకు కారణమైంది. పది మందికి ఉపాధి మార్గమైంది. ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో హ్యాండ్ మేడ్ గాజులను ఇతర రాష్ట్రాలకూ సరఫరా చేస్తున్నది ఆమె. అంతేకాదు, వీహబ్ నేర్పిన వ్యాపార మెలకువలతో లక్క గాజుల తయారీని కుటీర పరిశ్రమ స్థాయికి తీసుకెళ్లింది. అలా, సృజనలో తనకు తిరుగులేదని నిరూపించుకుంటున్నది నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉజ్మా బేగం. ఉజ్మా బేగం.. తెలివైనది. చురుకైనది. కష్టసుఖాలు తెలిసిన యువతి. డిగ్రీ వరకూ చదివింది. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ తన సొంతూరు. పెండ్లి తర్వాత, తన అత్తింటికి అండగా నిలవాలనుకుంది. ఇద్దరు పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు సరిపడేంత ఆదాయం సమకూరితే చాలన్నట్టు మొదలు పెట్టింది. గాజుల తయారీలో అపార అనుభవం ఉన్న మామయ్య దగ్గర శిక్షణ తీసుకుంది. క్రమంగా ఆ కళపై పట్టు సాధించింది. నలుగురికీ నేర్పగల నైపుణ్యమూ అబ్బింది. అప్పటినుంచి ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇచ్చేది. ఆ వ్యాపకాన్ని కొనసాగిస్తూనే.. ఎనిమిదేళ్ల కిందట లక్క గాజుల తయారీ యూనిట్ ప్రారంభించింది. ఆధునిక ఫ్యాషన్లకు దీటుగా, అతివలను ఆకట్టుకునే డిజైన్లకు ప్రాణం పోసింది. ఒకరిద్దరితో మొదలైన వ్యాపారం క్రమంగా పదిహేను మందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరింది. మరికొంతమంది పార్ట్‌టైమ్ సిబ్బందీ ఉన్నారు. తొలుత యూనిట్ నిర్వహణ సులభంగానే అనిపించినా.. ఆర్థిక సమస్యలు నిత్యం వెనక్కి లాగేవి. కొన్నిసార్లు ముడిసరుకు కొనుగోలుకు కటకట. కొన్నిసార్లు జీతాలకు ఇబ్బంది. ఏం చేయాలో తోచని పరిస్థితి. ఆ సంక్షోభ సమయంలో భర్త అండగా నిలిచారు. ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) సమకూర్చిన సొమ్ము దానికి తోడైంది. అలా కష్టాలు గట్టెక్కాయి. దీంతో ఉజ్మా బేగం నాణ్యత మీదే దృష్టిపెట్టింది.

**సృజనతో...**

కస్టమర్లు కొత్తదనాన్ని కోరుకుంటారు. ట్రెండ్స్ ఫాలో అవుతారు. ఆ నాడిని మనం పట్టుకోవాలి. సృజనతో మెరుపులు మెరిపించాలి. అప్పుడే, మనసులు గెలుస్తాం. మనుగడ సాధిస్తాం. కొత్త డిజైన్లు సృష్టించడంలో ఉజ్మాకు తిరుగులేదు. దీంతో ఆర్డర్లు పెరిగాయి. ఉత్పత్తి అధికమైంది. ఆ లక్క గాజులకు మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాలతోపాటు, పొరుగు రాష్ట్రాల్లోనూ మంచి గిరాకీ ఉంది. తన దగ్గర నేరుగా కొనే కస్టమర్ల సంఖ్యే దాదాపు ఐదొందలు. ఇక రిటెయిలర్ల ద్వారా కొనేవారు లెక్కలేనంతమంది. నిజంగానే ఆ లక్క గాజులు ఏ అంతర్జాతీయ శ్రేణి కారా□నాలోనో తయారు చేసినట్టు ఉంటాయి.

**వీహబ్‌తో దోస్తీ...**

'నా ప్రయాణంలో వీహబ్ సహకారం మరువలేనిది' అని చెబుతుంది ఉజ్మా. తొలి దశలో ఐకేపీ ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే.. ఎదుగుతున్న దశలో వీ హబ్ నేనున్నానంటూ తోడైంది. ఆ అనుబంధమూ విచిత్రంగానే మొదలైంది. జిల్లా డ్వాక్రా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశానికి వీ హబ్ సీఈవో దీప్తి రావుల వెళ్లారు. అక్కడే ఉజ్మా ఆమెను సంప్రదించింది. ఆమె చురుకుదనం, ఉత్సాహం దీప్తికి చాలా నచ్చాయి. వీహబ్‌కు ఆహ్వానించారు. ఉజ్మా ఉత్సాహంగా హైదరాబాద్ ప్రయాణమైంది.. వీహబ్ ఓ స్ఫూర్తికేంద్రంలా కనిపించింది ఆమెకు. ఓరియెంటేషన్ సెషన్‌లో పాల్గొనడం ద్వారా వ్యాపారానికి అవసరమైన నిర్మాణ వ్యవస్థ, మార్కెటింగ్, ఫైనాన్స్ తదితర అంశాలపై అవగాహన వచ్చింది. ఆ సూత్రాలను తన యూనిట్‌కు అన్వయిస్తూ క్రమంగా విస్తరణ చేపట్టింది ఉజ్మా.



ఏపీ, తెలంగాణలోని ఔత్సాహిక మహిళలకు తరచూ శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది ఉజ్మా. వారాల తరబడి ఇతర ప్రాంతాలకు వెళ్లి రావడమనేది వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారం. వ్యాపారానికి కూడా ఇబ్బంది. దీంతో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని భావిస్తున్నది. యూట్యూబ్ ఛానెల్ ప్రారంభానికి కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి కనుక అందుబాటులోకి వస్తే.. సాధారణ మహిళలు సైతం ఇంటి దగ్గరే కూర్చుని సొంతంగా గాజులను డిజైన్ చేసుకోవచ్చు. స్వయం ఉపాధిని పొందవచ్చు. 'ఏ మహిళకైనా సంపాదనతో ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆత్మగౌరవమూ పెరుగుతుంది. తోటి స్త్రీల కోసం నేను చేస్తున్న ప్రయత్నమూ అలాంటిదే' అంటుంది ఉజ్మా.

# ఢిల్లీపై కోల్‌కతా ఉత్కంఠ విజయం











ఢిల్లీ: ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతాకు బ్యాటర్లు సమిష్టిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. అంగ్‌క్రిష్ రఘువంశీ (32 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), రింకూ సింగ్ (25 బంతుల్లో 36, 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో 190/9 పరిమితమైంది. డుప్లెసిస్(62), అక్షర్‌పటేల్(43)రాణించారు. నరైన్(3/29), వరుణ్ చక్రవర్తి(2/39)..ఢిల్లీ పతనాన్ని శాసించారు.

భారీ ఛేదనలో ఢిల్లీకి ఇన్నింగ్స్ రెండో బంతికే షాక్ తగిలింది. అనుకుల్ బౌలింగ్‌లో పొరెల్ (4) మిడాఫ్ వద్ద రసెల్ చేతికి చిక్కాడు. కరుణ్ నాయర్ (15), కేఎల్ రాహుల్ (7) కూడా నిరాశపరిచారు. కానీ డుప్లెసిస్ ధాటిగా ఆడాడు. మూడు బౌండరీలతో హర్షిత్‌కు స్వాగతం పలికిన డుప్లెసిస్.. వరుణ్ 8వ ఓవర్లో 4, 4, 6 దంచాడు. డుప్లెసిస్‌కు అక్షర్ జతకలవడంతో ఢిల్లీ స్కోరు వేగం ఊపందుకుంది. 31 బంతుల్లో అర్ధశతకం పూర్తిచేసుకున్న డుప్లెసిస్.. అదే జోరును కొనసాగించాడు. వీలుచిక్కినప్పుడల్లా బంతిని బౌండరీ లైన్ దాటించిన ఈ ద్వయం ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా ఆడింది. 42 బంతుల్లోనే 76 పరుగులు జోడించి ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని నరైన్ 14వ ఓవర్లో విడదీశాడు. ఒకే ఓవర్లో అక్షర్‌తో పాటు స్టబ్స్(1)ను ఔట్ చేసి కోల్‌కతాను పోటీలోకి తీసుకొచ్చాడు. అప్పటి వరకు లక్ష్యం వైపు సాఫీగా సాగిన ఢిల్లీని డుప్లెసిస్‌ను ఔట్ చేయడం నరైన్ మళ్లీ దెబ్బకొట్టాడు. ఈసారి తన వంతు అన్నట్లు వరుణ్ 18వ ఓవర్‌లో వరుస బంతుల్లో అశుతోష్(7), స్టార్క్(0)ను ఔట్ చేసి కోల్‌కతా విజయానికి బాటలు వేశాడు. ఆఖర్లో విప్రాజ్ నిగమ్(38) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది.మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన కోల్‌కతా ఇన్నింగ్స్ ఆసాంతం దూకుడు మంత్రాన్ని జపించింది. ఢిల్లీ ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశించాలనే పక్కా ప్రణాళికతో బరిలోకి దిగిన ఆ జట్టు.. ఆరంభం నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడింది. ఆ జట్టులో ఒక్క బ్యాటర్ కూడా అర్ధశతకం సాధించకపోయినా ప్రత్యర్థి ఎదుట 205 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడం విశేషం. ఓపెనింగ్ జోడీ గుర్బాజ్ (12 బంతుల్లో 26, 5 ఫోర్లు, 1 సిక్స్), నరైన్ (16 బంతుల్లో 27, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) క్రీజులో ఉన్నది కొద్దిసేపే అయినా మెరుపులు మెరిపించి 3 ఓవర్లకే 48 రన్స్ జోడించారు. రెండో ఓవర్ వేసిన చమీర బౌలింగ్‌లో నరైన్ 6, 4, 6 బాదగా గుర్బాజ్ ఓ ఫోర్ కొట్టడంతో మొత్తంగా 25 పరుగులొచ్చాయి. స్టార్క్ మూడో ఓవర్లో 4, 4, 6తో రెచ్చిపోయిన గుర్బాజ్.. వికెట్ల వెనుకాల పొరెల్ డైవింగ్ క్యాచ్‌తో ఔట్ అయ్యాడు. రహానే వచ్చీ రాగానే స్టార్క్ బౌలింగ్‌లో 6, 4తో పాటు ముకేశ్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు దంచేయడంతో పవర్ ప్లేలో కోల్‌కతా 79/1గా నిలచింది. కానీ నాలుగు బంతుల వ్యవధిలో నరైన్, రహానే పెవిలియన్ చేరారు. వెంకటేశ్ అయ్యర్ (7) మళ్లీ విఫలమైనా రఘువంశీతో జతకలిసిన రింకూ.. స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. విప్రాజ్ బౌలింగ్‌లో రఘువంశీ రెండు సిక్సర్లు బాదగా 15వ ఓవర్లో రింకూ రెండు బౌండరీలు, ఓ సిక్స్‌తో కుల్‌దీప్‌ను శిక్షించాడు. ఐదో వికెట్‌కు 61 రన్స్ జోడించిన ఈ జోడీ కూడా వెంటవెంటనే పెవిలియన్‌కు చేరింది. ఆఖర్లో రసెల్ మెరుపులు మెరిపించాడు.

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| బెంగళూరు | 10 | 7 | 3 | 0 | 14 | 0.52 |
| ముంబై | 10 | 6 | 4 | 0 | 12 | 0.88 |
| గుజరాత్ | 9 | 6 | 3 | 0 | 12 | 0.74 |
| ఢిల్లీ | 10 | 6 | 4 | 0 | 12 | 0.36 |
| పంజాబ్ | 9 | 5 | 3 | 1 | 11 | 0.17 |
| లక్నో | 10 | 5 | 5 | 0 | 10 | -0.03 |
| కోల్‌కతా | 10 | 4 | 5 | 1 | 9 | 0.27 |
| రాజస్థాన్ | 10 | 3 | 7 | 0 | 6 | -0.34 |
| హైదరాబాద్ | 9 | 3 | 6 | 0 | 6 | -1.10 |
| చెన్నై | 9 | 2 | 7 | 0 | 4 | -1.30 |

నోట్: జ-జట్టు, మ్యా-మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, ఫ.తే-ఫలితంతేలనిది పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలోనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.

కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది. ఆకులు, అలములు తినకుండా. పూవుల్లో ఉండే మకరందాన్నే తాగుతుంది. ప్రకృతి ధర్మానికి కట్టుబడి గ్రుడ్లు పెట్టిన మరుక్షణం ఈ సంసార జగత్తులో చిక్కుకోక మరణిస్తుంది. అదీ తపస్సు ఇచ్చే ప్రతిఫలం. అలాగే తపస్సిద్ధి పొందిన మానవుడు ఈ సంసార లంపటంలో చిక్కుకోకుండా భగవన్నామామృత పానంతో తరిస్తాడు




# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?



గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం - ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవును నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు - శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?






పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట.త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?

%పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ ఈ ఆలయం కొలువుతీరి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ ఆలయానికి ఆ ప్రాంతంలో ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా రాకపోతే ఆలయ ప్రాంగణంలో ఉండే తేనెటీగలు కుట్టి తరిమేస్తాయని భక్తులు ఇక్కడ ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో మార్లు అక్కడ జరిగిందట. అందుకే భక్తులు ఈ ఆలయానికి వచ్చేటప్పుడు ఎంతో నిష్టగా, త్రికరణ శుద్ధిగా వచ్చి ఆ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇంతకు ఆ ఆలయం ఏంటో%ౌ%. ఆ ఆలయంలో కొలువుతీరిన దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే%ౌ% ఈ కథనం చదివేయండి..!

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం భారీగా తరలి వస్తారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇక్కడ కొలువైన దేవుడిని సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని భక్తులు భావిస్తారు. శ్రీమహావిష్ణు రూపం ఇక్కడ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి రూపంలో వెలసినట్లుగా ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తుంటారు. కానీ ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా లేకపోతే ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఉన్న తేనెటీగలు వారిని కుట్టి ఆలయ ఆవరణలో నుంచి తరిమేస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో సార్లు నిరూపితమైందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతారు.

తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసేటప్పుడు గోవింద గోవింద అంటూ నామస్మరణ చేస్తే ఆ తేనెటీగలు కుట్టవని భక్తులు నమ్ముతారు. అలాగే తేనెటీగలు కుట్టే సమయంలో ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండంలో దిగడం వల్ల కూడా తేనెటీగలు కుట్టవని భక్తులు చెబుతారు. ప్రతి వేసవికాలంలో ఇక్కడ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. స్వామివారికి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రతి శనివారం ఈ ఆలయం తెరచి ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఆలయం ఉండడంతో మిగతా రోజుల్లో భక్తులకు అధికారులు అనుమతి ఇవ్వరు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ దర్శనానికి భక్తులకు అనుమతి ఉండదు. ఈ ఆలయానికి గిద్దలూరు నుంచి అంబవరం, వెలుపల్లి గ్రామాల మీదుగా జేపీ చెరువు గ్రామానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామం మీదుగా కూడా జేపీ చెరువు గ్రామానికి వెళ్ళవచ్చు. ప్రతి శనివారం భక్తులు ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు కూడా నడుపుతుంది.

**మేషం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**వృషభం**

తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**మిథునం**

రుణప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉండకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. స్త్రీలకు స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది.

**కర్కాటకం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనంవహించక తప్పదు.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా ఉండటం మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అనారోగ్య బాధలు ఉండవు.

**తుల**

ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**వృశ్చికం**

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు.

**ధనుస్సు**

కుటుంబమంతా సంతోషంగా ఉంటారు. గతంలో వాయిదావేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుంది. స్థిరనివాసం ఉంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

**మకరం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**కుంభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మీనం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

# ఫ్లాట్ అవ్వాల్సిందే!





కొన్ని దుస్తులు, ఇంకొన్ని ఆభరణాలు, మరికొన్ని యాక్సెసరీస్.. చూడగానే ఫ్లాట్ అయిపోతాం. మనవే అనిపించుకునేదాకా కుదుటపడదు మనసు. కానీ ఎప్పుడూ మనమే ఫ్లాట్ అవ్వడం కాదు, మనకోసం ఫ్లాట్ అయిపోయే నగలూ ఉన్నాయి. అవే.. 'ఫ్లాట్ చెయిన్ నెక్లెస్'లు. విభిన్న పెండెంట్లు, రకరకాల డిజైన్లతో తయారవుతున్నాయీ కంఠాభరణాలు అందంగా ఉండటం, విభిన్నంగా కనిపించడం%ూ% కొత్త నగకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలు. ఈ రెండూ ఉంటేనే మహిళాబోర్డు పరీక్షలో మంచి మార్కులు పడతాయి ఆభరణానికి. అప్పుడే వాటి కరిక్యులమ్ వీటాకి బలం కూడా. మలి రౌండ్‌లో నెగ్గుకొచ్చి మార్కెట్ జోరును అందుకునే అవకాశమూ వాటికే. అచ్చంగా ఆ అర్హతలన్నీ ఉన్నాయి ఫ్లాట్ మెష్ చెయిన్ నెక్లెస్‌లకు. మెడను అలంకరించే గొలుసు పల్చగా, వెడల్పుగా ఉండటం ఇందులోని ప్రత్యేకత. అంటే సాధారణంగా మనం చూసే గొలుసుల్లా గుండ్రం గానో, డిజైన్లతో ఉబ్బెత్తుగానో కాకుండా.. చదరంగా ఉండటం వల్ల ఇవి ఫ్లాట్ నెక్లెస్‌లు అయ్యాయన్నమాట. పై మెడకు పెట్టుకునేలా చోకర్ తరహాతో పాటు, ఇంకాస్త కిందికి ధరించే నెక్లెస్‌లా కూడా రూపొందుతున్నాయి. సాదా చెయిన్‌కు పెద్ద పెండెంట్%ూ% దానికి సరిపోయే జుంకాలతో వచ్చేవి కొన్నయితే, గొలుసు మీద మామిడి పిందెలు, పువ్వుల్లాంటి బంగారు మోటిఫ్స్‌తో వచ్చేవి మరికొన్ని. లాకెట్లలో సంప్రదాయ డిజైన్లలో కనిపించే నెమళ్లూ, లక్ష్మీదేవి రూపుల్లాంటివీ ఉంటున్నాయి. బంగారంలో వజ్రాలు, రత్నాలు, ముత్యాలు పొదిగి చూడముచ్చటైన డిజైన్లలో దొరుకుతున్నాయి కూడా. చెయిన్ వెనుక హుక్ పెట్టుకునే భాగంలో డిజైన్లు వచ్చేలా ప్రత్యేకంగానూ తయారు చేస్తున్నారు. ఫ్లాట్ నెక్లెస్ మిమ్మల్నీ ఫ్లాట్ చేసిందా?

చిన్న యసులోనే పెండ్లి. పెద్ద చదువు ఆలోచనకు బ్రేక్ పడింది. ఇల్లు, భర్త, పిల్లలే లోకంగా బతికింది. ఆరేండ్ల తర్వాత ఊపిరి పీల్చుకునే అవకాశం వచ్చింది. తిరిగి చదువు కొనసాగించింది. ప్రైవేటు టీచర్‌గా పిల్లలకు పాఠాలు బోధించింది. ట్యూటర్‌గానూ పనిచేసింది. అయినా, ఎదుగూ బొదుగూ లేని జీవితం. ఆదాయం విషయంలోనూ అంతులేని అసంతృప్తి. వ్యాపారం చేద్దామన్నది ఒకప్పటి కల. కానీ ఆర్థిక పరిస్థితులు అడ్డొచ్చాయి. అన్ని తలుపులూ మూసుకుపోయి, అన్ని ఆశలూ ఆవిరైపోయి.. తన ఉనికే ప్రశ్నార్థకమైందని బాధపడుతున్న సమయంలో 'దళిత బంధు' కాంతిరేఖలా కనిపించింది. 'వీ హబ్' ఆమెను పారిశ్రామిక వేత్తగా నిలబెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన నీరేటి మౌనిక విజయ ప్రస్థానమిది.%కొన్ని జీవితాల్లో సినిమాలను తలపించే మలుపులు ఉంటాయి. స్ఫూర్తి కథనాలను గుర్తుకుతెచ్చే విజయాలూఉంటాయి. తనకంటూ ఓ రోజు వస్తుందనీ, దర్జాగా వ్యాపారం చేసుకుంటాననీ నీరేటి మౌనిక కలలో కూడా ఊహించి ఉండదు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని సింగాపూర్ తన స్వగ్రామం. చిన్నతనంలోనే పెండ్లయింది. అప్పటికి తను ఇంటర్ చదువుతున్నది. ఆ తర్వాత, డిగ్రీ చేయాలనీ, వీలైతే ఎంబీయే పట్టా అందుకోవాలనీ ఆమె స్వప్నం. కానీ, వివాహంతో ఆమె కలల రెక్కలు తాత్కాలికంగా తెగిపోయాయి.

## కొంగొత్త జీవితం..

కొంతకాలానికి పరిస్థితులు సర్దుకున్నాయి. చిన్నప్పటి నుంచీ చదువుపై ఉన్న ఆసక్తితో తిరిగి చదువు కొనసాగించింది. డిగ్రీ పూర్తి చేసింది. భర్త చిరుద్యోగి. ఇద్దరు పిల్లలు. కుటుంబానికి ఆసరాగా కొంతకాలం ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేసింది. ప్రతినిత్యం గంటల తరబడి నిలుచునే పాఠాలు చెప్పడం వల్ల వెన్ను నొప్పి, సయాటికా వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో టీచర్ ఉద్యోగాన్ని వదిలేసింది. ఇంట్లోనే ట్యూషన్స్ చెప్పింది. ఈ ఆదాయమూ అంతంత మాత్రమే. మనసులో ఏదో వెలితి. సొంతంగా ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడి పెట్టే స్తోమత లేదు. ఈ పరిస్థితుల్లో 'దళిత బంధు' పథకం మౌనికకు బాసటగా నిలిచింది.

**'వీ హబ్' మార్గనిర్దేశంలో..** ఎంతోమంది గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన 'వీ హబ్' వేదిక.. దళితబంధు లబ్ధిదారులకూ మార్గనిర్దేశం చేసింది. దళితబంధుకు ఎంపికైనవారిలో ఔత్సాహిక మహిళలను గుర్తించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది. ఇదే క్రమంలో మౌనికకూ 'వీ హబ్' తోడ్పాటు అందించింది. ఏ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనే విషయంలో మౌనిక తర్జనభర్జన పడింది. కిడ్స్‌వేర్ దుకాణం నడపాలని తొలుత భావించింది. ఆమె భర్తకు డ్రైవింగ్ తెలుసు. దీంతో ట్యాక్సీ కొనాలనే ఆలోచనా వచ్చింది. ఆ సమయంలోనే వీ హబ్ ఓరియంటేషన్ సెషన్‌కు హాజరైంది. అక్కడే తనకంటూ ఓ స్పష్టత వచ్చింది. వ్యాపారం ద్వారా కుటుంబ ఆదాయం పెరిగి తన కాళ్లమీద తాను నిలబడగలనని భావించింది. వ్యాపారం బాగా నడిస్తే.. ఎప్పుడైనా ట్యాక్సీ కొనుగోలు చేయవచ్చని భర్తకు నచ్చ జెప్పింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్ పెట్టుకోవాలని సంకల్పించింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీలో శిక్షణ కూడా తీసుకుంది. యూనిట్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, యంత్రాల కొనుగోలు, కొటేషన్ల ధ్రువీకరణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆమోదం, మార్కెటింగ్ తదితర అంశాల్లో 'వీ హబ్' ఆమెకు అండగా నిలబడింది. ప్రతిదశలోనూ నడిపించింది.

**నెరవేరిన 'కల'..** మౌనిక వ్యాపార స్వప్నాన్ని 'దళితబంధు' నెరవేర్చింది. ఆమె జీవితంలో కొత్త వెలుగులు తెచ్చింది. ఉపాధి కోసం మౌనిక కుటుంబం ఘట్‌కేసర్ ప్రాంతానికి వలస వచ్చి ఉంటున్నది. దీంతో ఈ ప్రాంతంలోనే కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్‌ను ఏర్పాటుచేసుకుని ఆత్మగౌరవంతో బతుకుతున్నది. ట్యూటర్‌గా ఉన్నరోజుల్లో కనాకష్టంగా నెలకు నాలుగువేలు సంపాదించిన చేతులతోనే.. వ్యాపారాన్ని ప్రారంభించిన నాటి నుంచే నెలకు రూ.10వేలకు పైగా ఆర్జిస్తున్నది. బతకడానికి గతంలో ఎన్నో కష్టాలు పడ్డామని, జీవితం ఇంత బాగుంటుందని కలలో కూడా అనుకోలేదని మౌనిక సంబురంగా చెబుతున్నది. ఇద్దరు అమ్మాయిలను బాగా చదివిస్తానని వివరించింది. త్వరలోనే వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటానని వెల్లడించింది. అవును, ఒక విజయంతోనో, ఒక మలుపు దగ్గరో ఆగిపోవడం ఆంత్రప్రెన్యూర్స్ లక్షణం కాదు. ముమ్ముందుకు సాగుతూనే ఉండాలి.. మౌనికా పరుగెత్తాలిక!



# ఆరు గజాల అనుబంధం.. 6 యార్డ్స్ ప్లస్







కంచి పట్టు కట్టుకుంటే, పట్టుపురుగు జన్మ ధన్యం అవుతుంది. పోచంపల్లి చుడితే నూలుపోగుకు ప్రాణం లేచొస్తుంది. చందేరీలో అయితే చంద్రబింబమే. ఉప్పాడ కట్టుబడికి కుర్రకారు గుండెదడ పెరగడం ఖాయం. షిఫాన్‌లో ముస్తాబైతే నచ్చినవాడి ఎదలో పెను తుఫానే.కాకపోతే, ఆ అలంకరణ ఏ పెండ్లికో, పండగకో పరిమితం అవుతున్నది. కొత్తతరం అమ్మాయిలు.. ప్రత్యేక సందర్భాల్లోనూ చీరను దూరం పెడుతున్నారు. ఈ ధోరణి మృణాళిని శాస్త్రిని బాధపెట్టింది. ఆమె స్థాపించిన '6 యార్డ్స్ ప్లస్'.. చీరకట్టును యువతులకు దగ్గర చేస్తున్నది.నార చీర నుంచి పట్టు చీర వరకు దేని అందం దానిదే. ఎన్ని మాడ్రన్ డ్రెస్సులు వచ్చినా చీరకట్టుకు మించిన సోయగం లేదని తేలిపోయింది. కాకపోతే, చీరను సంప్రదాయ వేడుకలకే పరిమితం చేస్తున్నది నేటి తరం. దీంతో ఆ వైభవం మసకబారుతున్నది. చీర పట్ల ఉన్న అపోహలను, చీరకట్టు విషయంలో ఉన్న భయాలను పోగొట్టి.. గత వైభవం తీసుకురావాలన్నది '6 యార్డ్స్ ప్లస్' ఫౌండర్ మృణాళిని శాస్త్రి లక్ష్యం. వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరలను పరిచయం చేస్తూనే.. ఆరు గజాల చీరల సంస్కృతిని ఒక ఫ్యాషన్‌గా ప్రచారం చేస్తున్నారామె. మరోపక్క 'శారీ రివైవల్' ప్రణాళికతో పాతతరం చీరలకు కొత్త సొబగులు అద్ది భవిష్యత్ తరాలకు చేరవేసే ప్రయత్నం చేస్తున్నారు. మృణాళిని ఎంబీఏ చేశారు. కొంతకాలం ప్రభుత్వ సంస్థలు, ఎన్జీవోల తరఫున పని చేశారు. కానీ ఎక్కడో అసంతృప్తి. తన కల వేరు, చేస్తున్న కొలువు వేరు అనిపించింది. దీంతో తన అభిరుచినే కెరీర్‌గా ఎంచుకున్నారు. ఫ్యాబ్రిక్ రంగం వైపు అడుగులు వేశారు. %చిన్నతనంలో వేడుక ఏదైనా సరే, అమ్మ తనకు చీర చుట్టేసేది. దీంతో చీరతో పరిచయం, స్నేహం, బంధం.. అన్నీ కుదిరేశాయి. పెద్దయ్యాక కూడా ఆ ప్రేమ తగ్గలేదు. ఆఫీసుకు వెళ్లినప్పుడూ చీరలే కట్టేవారామె. ఆ మక్కువ కొద్దీ ఐదేండ్ల క్రితం.. '6 యార్డ్స్ ప్లస్' ప్రారంభించారు. పండుగ పబ్బాల వరకూ ఫర్వాలేదనిపించినా.. మిగతా సమయాల్లో చీరలు కాళ్లకు అడ్డుతగులుతాయని యువతుల భయం. కానీ అలవాటైతే చీరకట్టును మించిన సౌకర్యం లేదని భరోసా ఇస్తున్నారు మృణాళిని. 'కెరీర్ మహిళను హుందాగా చూపడంలో చీరల తర్వాతే.. ఏ దుస్తులైనా' అంటారామె.



**ట్రెండీ స్టైలిష్‌గా..** వైవిధ్యమైన చీరకట్టుతో అందరినీ ఆకట్టుకుంటారు మృణాళిని. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన చీరకట్టు ఉంటుంది. ఎవరి సంస్కృతికి తగినట్టు వారు చీరలు కట్టుకుంటారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు ఒకలా, పూజల సమయంలో ఒకలా ధరిస్తారు. ఇవే కాదు, ఇంకా చాలా కట్టుబడులు ఉన్నాయి. వాటన్నిటిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు మృణాళిని. కుచ్చిళ్లు పెట్టుకోవడం తెలియని వారికి ప్రాథమిక పాఠాలు బోధిస్తారామె. క్షణాల్లో ముస్తాబు కావడానికి రెడీమేడ్ చీరలనూ రూపొందిస్తారు.

**'శారీ రివైవల్' ప్రోగ్రామ్**



చీర ఓ మధుర జ్ఞాపకం. బీరువాలో కొలువైన ఒక్కో చీరతో ఓ అనుభూతి ముడిపడి ఉంటుంది. దాని వెనుక ఏదో ఓ కథ ఉంటుంది. అవన్నీ భవిష్యత్ తరాలకు తెలిసేలా 'శారీ రివైవల్' ప్రోగ్రామ్ ప్రారంభించారు. పాత చీరల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు మృణాళిని. బంజారాహిల్స్ కమలాపురి కాలనీలోని '6 యార్డ్స్ ప్లస్' ఆవరణలో పాత చీరలను కొత్త డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అంతెందుకు.. గోవా 'కుంది' చీరలు, సిద్దిపేట 'ముత్యంగడి' చీరలు పైకి నిరాడంబరంగా కనిపించినా రాజసాన్ని ప్రదర్శిస్తాయి. మార్కెట్‌లో అరుదుగా దొరికే ఈ చీరలకు కొత్త హంగులు అద్ది అందిస్తారామె. కాబట్టే ఆ చీరలు విదేశాలకూ వెళుతున్నాయి. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. 'చీరకు ప్రాణంపోయడంలో ఎంతో మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. ఆ గొప్పతనం పిల్లలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనదే. అప్పుడే వాళ్లు చీరతో అనుబంధాన్ని పెంచుకోగలరు' అంటారు మృణాళిని. ఆమె ఆంత్రప్రెన్యూర్‌షిప్ కలలకు 'వీ హబ్' మద్దతు పలికింది. నెట్ వర్కింగ్ అందించింది. మార్కెటింగ్ మెళకువలు నేర్పింది. వ్యాపార విస్తరణకు దోహదపడింది. విజయానికి సాయపడింది.

# ఏక్‌దమ్ ఫిట్





ఆరోగ్యంగా ఉండాలంటే.. ఫిట్‌గా ఉండాలి. ఫిట్‌గా ఉండాలంటే.. బరువును అదుపులో ఉంచాలి. అయితే, అదనపు కొవ్వును వదిలించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదు. ఆ ప్రయత్నంలో ఉన్నవారికి శాస్త్రీయమైన మార్గాన్ని చూపుతున్నారు క్లినికల్ న్యూట్రిషనిస్ట్, మైండ్ అండ్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్.. దీపిక చలసాని. ఆమె నేతృత్వంలోని 'ఫిట్4లైఫ్ ఇండియా'ఊబకాయంపై యుద్ధం ప్రకటించింది. దీపిక చలసాని.. పుణెలో పుట్టి పెరిగారు. తమిళనాడు నీలగిరి జిల్లాలోని కోటగిరి బోర్డింగ్ స్కూల్‌లో చదివారు. సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఎంబీఏ పట్టా కూడా ఉంది. ఆ తర్వాత కార్పొరేట్ కెరీర్ మొదలైంది. మైక్రోసాఫ్ట్, విప్రో, గూగుల్ తదితర దిగ్గజ సంస్థలకు సేవలందించారు. ఆ సమయంలోనే పెండ్లయింది. ఇద్దరు పిల్లలు. కెరీర్‌లో చాలా పేరు సంపాదించారు. ఖ్యాతి వచ్చినా, డబ్బు పోగైనా.. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. తరచూ ప్రయాణాలు, తీరిక లేనంత ఒత్తిడి వల్ల రోగాలు చుట్టు ముట్టాయి. నాలుగు పదులు నిండకుండానే బీపీ, షుగర్ దాడి చేశాయి. నిస్సత్తువ ఆవహించింది. బరువు కూడా అధికమైంది. ఒక దశలో 95 కిలోలు దాటింది. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించొచ్చు. ఒంటినిండా రోగాలు ఉన్నప్పుడు, బీరువా నిండా డబ్బున్నా వృథా అని తెలుసుకున్నారు. ఉద్యోగానికి స్వస్తి పలికి.. బరువు తగ్గే మార్గాలు అన్వేషించారు. ఎంతోకొంత తగ్గినా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చేవి. ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. 'ఇంత చదువు చదివి నా ఆరోగ్యాన్ని నేనే కాపాడుకోలేక పోతున్నానే?' అని బాధపడేవారు.

**సమాధానం కోసం..** దీపిక తండ్రి సుబ్బారావు కూడా ఊబకాయంతో బాధపడేవారు. కానీ పట్టుదలతో పాతిక కిలోలు వదిలించుకున్నారు. 'నేను మాత్రం తగ్గలేనా?' అనుకున్నారు దీపిక. 'బరువు తగ్గాలంటే ఏం చేయాలి?' అనే ప్రశ్నకు జవాబు వెతికారు. ఈ క్రమంలో కొత్త విషయం తెలిసింది. డైట్ కంట్రోల్ కంటే మైండ్ కంట్రోల్ ముఖ్యమని అర్థమైంది. మైండ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వివిధ కోర్సులు చేశారు. 'ఈటింగ్ థెరపీ' ప్రాక్టీస్ చేశారు. పళ్లెంలో పోషకాలకు స్థానం కల్పించారు. ఒక్కసారిగా భారీగా బరువు తగ్గడం కంటే.. మెల్లమెల్లగా తగ్గే పద్ధతినే ఎంచుకున్నారు. రెండు సంవత్సరాల్లో 95 కిలోల నుంచి 68 కిలోలకు వచ్చారు. బరువు తగ్గుతున్నప్పుడు బాడీలో డిటాక్సిఫికేషన్ మొదలవుతుంది. నీరసంగా అనిపిస్తుంది. ఫుడ్ ట్రెండ్ మారడం వల్ల తరచూ మూడ్ మారిపోతుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుంది. ఇష్టమైన రుచులకు దూరంగా ఉండటం కష్టంగానే ఉంటుంది. ఇవన్నీ అదుపు చేయడానికే.. మైండ్ కంట్రోల్ థెరపీని పరిచయం చేస్తారు దీపిక. మనసును గెలిస్తే, పొట్టను గెలవడం ఏమంత కష్టం కాదు. అలా మనసు కేంద్రంగా ఊబకాయంపై పోరాటం మొదలుపెట్టారు.

**సన్నిహితులతో మొదలై..** క్రమంగా 23 కిలోల బరువు తగ్గిన దీపికను చూసి బంధువులు, స్నేహితులు ఆశ్చర్యపోయారు. 'ఎలా సాధ్యమైంది?' అని అడిగారు. దీంతో దీపిక తాను అనుసరించిన వెయిట్ మేనేజ్‌మెంట్ సూత్రాలను వారికీ పరిచయం చేశారు.

చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయి. దీంతో బరువు తగ్గాలనుకునే వారికోసం 'ఫిట్4లైఫ్ ఇండియా' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశారు దీపిక. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ ప్రారంభించారు. అంతలోనే కరోనా రావడంతో ఆన్‌లైన్‌కే పరిమితం చేశారు. అక్కడితో ఆగకుండా.. విదేశాలకు వెళ్లి అధునాతన పద్ధతులు అధ్యయనం చేశారు. ఇప్పుడు ఐదు ఖండాల్లో ఫిట్4లైఫ్ ఇండియా సేవలందిస్తున్నది. దేశ మంతటా ఫిట్4లైఫ్‌కు క్లయింట్లు ఉన్నారు. 'బరువు తగ్గడం వల్ల శరీరమే కాదు, మనసూ తేలికపడుతుంది. వృద్ధాప్య లక్షణాలు దూరం అవుతాయి. నా దృష్టిలో ఇదొక సామాజిక వ్యాపారం. ఊబకాయంపై యుద్ధం. అధిక బరువుపై పోరాటం' అంటారు దీపిక.

**తగ్గాలంటే..** ఆహారపు అలవాట్ల విషయంలో క్రమశిక్షణ తప్పితే.. వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది.

ఒక్కొక్కరి శరీరతత్వం ఒక్కోలా ఉంటుంది. శరీర వ్యవస్థను, జీర్ణశక్తిని బట్టి డైట్ నిర్ణయించుకోవాలి. మేం ఇచ్చే ఫుడ్ వాళ్ల మైండ్‌సెట్‌కి సూట్ అవుతుందా లేదా అన్నదీ పరిశీలిస్తాం. ఫ్యామిలీ ఫుడ్ హిస్టరీని బట్టి ఆహార అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసి.. బరువుకు, వయసుకు తగినట్టు ప్రొటీన్లు అందిస్తాం.

# రంగుల రాజ్యం!

ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. మళ్లీ ప్రకృతి వైపు, సహజత్వం వైపు అడుగులేస్తే ఎంత బాగుంటుందో వివరిస్తున్నారు మాన్య చేరబుద్ధి. నేచురల్ డైయింగ్ కాన్సెప్ట్‌తో సహజ సిద్ధమైన రంగులను పరిచయం చేస్తున్నారామె.ఇష్టమైన షర్ట్ మీద కాఫీ మరక పడితే మనసు విలవిల్లాడుతుంది. ఖరీదైన పట్టుచీరకు మొండి మరక అంటుకుంటే గుండె జారి గల్లంతైపోతుంది. అదేదో సబ్బుల కంపెనీ ప్రకటనలో చెప్పినట్టు మరక మంచిదే అంటున్నది మాన్య. కాకపోతే అది సహజంగా తయారు చేసుకున్నది అయితే చాలంటుంది. సహజ పద్ధతుల్లో దుస్తుల మీద రంగుల అద్దకం గురించి అధ్యయనం చేసిందామె. ఎంతో మందికి ఆన్‌లైన్‌లో నేచురల్ డైయింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నది మాన్య చేరబుద్ధి.నేచురల్ డైయింగ్ కొత్తగా వచ్చిందేం కాదు. పురాతన కాలం నుంచీ ఉన్నదే. బట్టలు రంగురంగుల్లో ఆకర్షణీయంగా కనిపించేందుకు పూలు, ఆకులు, సుగంధ ద్రవ్యాల నుంచి తీసిన వర్ణాలను వాడేవారు. సింథటిక్ డైయింగ్ పెరిగిన తర్వాత ఈ ప్రక్రియ క్రమంగా కనుమరుగు అవుతున్నది. చాలామంది పిల్లలకు రంగులు ఎక్కడి నుంచి వస్తాయో కూడా తెలియదు. ఎక్కడో పరిశ్రమల్లో తయారు చేస్తారనే అనుకుంటారు. కానీ, 'ప్రకృతి మనకు తీరొక్క రంగులను బహుమతిగా ఇచ్చింది. రంగులు కూడా ఒక రకమైన ఔషధమే' అంటారు మాన్య. ఈ సహజ వర్ణాలను పసుపు, ఉల్లిపొట్టు, దానిమ్మ తొక్కలు, రకరకాల పూలు, మోదుగు ఆకులు, పోకలు, టీ పొడి, కాఫీ పొడి, మంజిష్ట, పత్తిముగం వంటి వాటితో తయారు చేసుకుని.. వస్త్రాలపై నైపుణ్యంతో అద్దుతుంది మాన్య.సహజ సిద్ధమైన రంగుల తయారీకి ప్రత్యేక పద్ధతులు ఉంటాయి. ముందు మనకు కావాల్సిన రంగు దేని నుంచి వస్తుందో గుర్తించాలి. తర్వాత ఆ పదార్థాన్ని వేడినీళ్లలో 40 నిమిషాల పాటు మరగబెట్టాలి. అప్పుడే, అందులోని రంగు నీటిలోకి దిగుతుంది. డై వేసే ముందు బట్టలను పటిక నీళ్లలో నానబెట్టాలి. తర్వాత నీడలో ఆరేయాలి. అయితే, మనం డై వేయాలనుకున్న ఫ్యాబ్రిక్ కాటన్‌ది అయితేనే రంగు బాగా అంటుకుంటుంది. పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూల రంగులు అద్దకం చేసిన వస్త్రాలను నిత్యం ధరించడం వల్ల అందులోని ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. చెమట వాసనను అడ్డుకుంటాయి.






**ఆయుర్ వస్త్రం..** ఇప్పటి వరకు మాన్య ఐదువేల మందికి సహజ వర్ణాల తయారీ పద్ధతిని నేర్పింది. అందులో ఓ యాభైమంది నేచురల్ డైయింగ్ బిజినెస్ కూడా స్టార్ట్ చేశారు. నేచురల్ డైయింగ్ పుట్టిందే భారతదేశంలో. మనకు ఆయుర్వేదం మాత్రమే తెలుసు. 'ఆయుర్ వస్త్ర' అనే అంతే ప్రాచీన శాస్త్రం కూడా ఒకటి ఉందన్న సంగతే మరిచిపోయాం. ఈ విషయాలు అందరికీ తెలిసేలా సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, క్లాసులు నిర్వహిస్తున్నది మాన్య. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన మాన్యకు చిన్నప్పటి నుంచీ కళలు, ప్రకృతి అంటే ఇష్టం. ఆ మక్కువతోనే చిన్నప్పటి నుంచీ ఆకులు, పూలను గమనించేది.

# హెపటైటిస్‌ను అరికడదాం

# కాలేయాన్ని కాపాడుకుందాం!

ఆల్కహాల్ అతిగా తాగేవాళ్లకే కాదు.. దాని జోలికి వెళ్లని వాళ్ల కాలేయం కూడా దెబ్బతింటున్నది.. కారణం.. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు. హెపటైటిస్ వ్యాధి, అది వచ్చే విధానం పట్ల అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. 2030 కల్లా హెపటైటిస్‌ని నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు పెద్ద దేశాలన్నీ ఇందుకోసం ప్రయత్నిస్తున్నాయి. మనదేశం కూడా నేషనల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ని 2018లో మొదలుపెట్టింది. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రయత్నించాలంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రావు. ఆయన సేవ్ ద లివర్ ఫౌండేషన్ ద్వారా హెపటైటిస్‌తో యుద్ధం చేస్తున్నారు.




## ఆయనేమంటున్నారంటే..

సేవ్ ది లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హెపటైటిస్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాం. ఇందులో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ మండలంలో హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. ఆర్ఎంపి డాక్టర్లు నీడిల్‌ని స్టెరిలైజ్ చేయకుండా అందరికీ ఒకే సూది వాడడమే ఇందుకు ప్రధాన కారణం. సురక్షితం కాని లైంగిక సంబంధాలు కూడా కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ జబ్బుల పట్ల అందరం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్లు రావడానికి మద్యం తరువాత రెండో ముఖ్య కారణం హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు. పరీక్షలు చేస్తే తప్ప ఇవి బయటపడవు. దురదృష్టవశాత్తు డాక్టర్లు, హెల్త్‌కేర్ కమ్యూనిటీలో కూడా చాలామందికి హెపటైటిస్ గురించిన అవగాహన లేదు. హెపటైటిస్‌కి పరీక్షలు చేయించడం లేదు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టుకు రిఫర్ కూడా చేయట్లేదు. ముందుగా వీళ్లకు అవగాహన పెరిగితే పబ్లిక్‌లో అవగాహన తీసుకురాగలుగుతారు. ఇప్పుడున్న మందులతో హెపటైటిస్ సిని పూర్తిగా నయం చేయవచ్చు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బిని నివారించవచ్చు.

ఇండియాలో 2 నుంచి 3 శాతం మందిలో హెపటైటిస్ బి, 1 శాతం మందిలో హెపటైటిస్ సి కనిపిస్తున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలంలో, ఖమ్మం, వైరా మధ్య ఉన్న గ్రామాల్లో హెపటైటిస్ వ్యాధి ఎక్కువగా ఉన్నట్టు సర్వేల్లో తేలింది. ఇక్కడ 2.5 నుంచి 3 శాతం వరకు హెపటైటిస్ సి, 10 నుంచి 14 శాతం మందిలో హెపటైటిస్ సి ఉన్నాయి.

### నిశ్శబ్ద జబ్బు

హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు నిశ్శబ్దంగా లివర్‌ని కబళిస్తాయి. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత కొందరిలో వాంతిలో రక్తం పడడం, మలం నలుపు రంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అప్పటికే లివర్ సిర్రోసిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే ముందుగా గుర్తించడానికి హెపటైటిస్ బికి హెచ్‌బిఎస్ యాంటిజెన్ టెస్టు, హెపటైటిస్ సికి యాంటి హెచ్‌సీవీ టెస్టు అందరూ చేయించుకోవాలి. వైరస్ యాక్టివ్‌గా ఉండి, లివర్‌ని డ్యామేజ్ చేస్తుందా లేదా తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్టు, హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) డిఎన్ఎ టెస్టు ఉపయోగపడతాయి. వైరస్ యాక్టివ్‌గా లేకుంటే ప్రతి 6 నెలల నుంచి ఏడాదికి లివర్ ఫంక్షన్ టెస్టు చేయించుకోవాలి. రెగ్యులర్ ఫాలోఅప్‌లో ఉండాలి. వైరస్ యాక్టివ్‌గా ఉంటే సిర్రోసిస్‌కి దారితీయకుండా, క్యాన్సర్ కాకుండా మందులు ఉన్నాయి. హెపటైటిస్ సికి 3 నెలల పాటు, హెపటైటిస్ బికి 5 నుంచి 10 ఏళ్లవరకు మందులు వాడాల్సి ఉంటుంది. హెపటైటిస్ బికి నెలకు వెయ్యి రూపాయలకు మించి కాదు. హెపటైటిస్ సికి 3 నెలలు చికిత్స చాలు. రోజుకు ఒక టాబ్లెట్ వేసుకుంటే చాలు ఇది 99 శాతం నయం అవుతుంది. .

### ఎలా వస్తుంది?

హెపటైటిస్ బి, సి వైరస్‌లు ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయి. కలుషిత సిరంజిలు, నీడిల్స్ వాడడం, ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడితే, లైంగిక సంబంధాల వల్ల, తల్లి నుంచి బిడ్డకు, సర్జరీ చేయడానికి వాడే పరికరాలు సరిగ్గా స్టెరిలైజ్ చేయకపోవడం వంటి వాటి కారణంగానూ వస్తుంది.

### నివారించేద్దాం..

-సర్జరీ చేయడానికి ముందు, ఇతర వైద్య ప్రక్రియలు చేయడానికి ముందు, డయాలిసిస్‌కు ముందు హెపటైటిస్ బి, సి పరీక్షలు చేయించాలి. కొన్ని హాస్పిటల్స్‌లో హెపటైటిస్ ఉన్నవాళ్లకు సెపరేట్ డయాలసిస్ మెషీన్లను వాడుతారు. ఇది అన్ని చోట్ల పాటించాలి.

-గుర్తింపు లేని బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని తీసుకోవడం గానీ, ఇవ్వడం గానీ చేయొద్దు.

-హెపటైటిస్ బికి వ్యాక్సిన్ ఉంది. 3 డోస్‌లు తీసుకుంటే చాలు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2011 నుంచి అప్పుడే పుట్టిన పిల్లలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నారు. అంతకుముందు పుట్టిన వాళ్లు అంటే 15 ఏళ్లు దాటిన వాళ్లందరూ 60 ఏళ్ల వయసువాళ్ల వరకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోవాలి.

హెపటైటిస్ బి, సి టెస్టులు చేయించుకోవాలి.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల్లో అవగాహన పెంచాలి. వాళ్లు పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేస్తారు. -లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకుంటే లక్షల్లో ఖర్చవుతుంది. హెపటైటిస్ బి,సిలకు ట్రీట్మెంట్ తీసుకుంటే వేలల్లో మాత్రమే ఖర్చవుతుంది. కాబట్టి ఇన్‌ఫెక్షన్ స్థాయిలోనే వీటిని నివారించాలి.

-దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవాళ్ల కోసం ప్రభుత్వం పూనుకోవాలి. ఆరోగ్యశ్రీలో హెపటైటిస్ చికిత్సను కూడా చేర్చితే ఎక్కువమంది లబ్ధి పొందగలుగుతారు. జిల్లా స్థాయిలో హెపటైటిస్ పరీక్షలు, ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉండాలి. హెచ్ఐవి లాగా భారీ ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

హెపటైటిస్ సి వచ్చిన వాళ్లలో 20 శాతం మందికి లివర్ సిర్రోసిస్ వస్తుంది. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు. హెపటైటిస్ బి వచ్చినవాళ్లలో 70 నుంచి 80 శాతం మందిలో లివర్ సిర్రోసిస్ రావొచ్చు. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు.

### సేవ్ ది లివర్ ఫౌండేషన్

2017 జనవరి నెలలో హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్ల నివారణే లక్ష్యంగా ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని 100 ప్రాంతాల్లో స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ చేశాం. 30 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించాం. స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని అవగాహన కలిగించాం. ఐజాలో 300 మంది పాజిటివ్ ఉంటే 20 మందే ట్రీట్‌మెంట్ ఖర్చు భరించగలిగేలా ఉన్నారు.



## మీకు మౌత్‌వాష్ వాడే అలవాటుందా... అయితే ఇది తప్పక చదవండి!

**నోటి శుభ్రత మాట దేవుడెరుగు**

**బీపీ ఉన్న వారికి మరీ ఇబ్బందులు**

**వ్యాయామం చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు**

ఉదయాన్నే బ్రష్ చేసిన తర్వాత కొందరికి మౌత్‌వాష్ పుక్కిల్లించడం అలవాటు. నోటి నుంచి దుర్వాసన రాకుండా, ఫ్రెష్‌గా ఉండేందుకు మౌత్ వాష్ వాడుతుంటారు. ఈ అలవాటు మీకూ ఉందా? అయితే తప్పకుండా ఈ కథనం చదవండి. ఎందుకంటే దీనివల్ల ప్రమాదం ఉందంటున్నారు ప్లేమౌత్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ముఖ్యంగా మీరు రోజూ చేసే వ్యాయామం వల్ల పొందే ప్రయోజనం పొందలేకపోగా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు

ఇలా

అవుతుందని చెబుతున్నారు.

వివరాల్లోకి వెళితే...

సాధారణంగా వ్యాయామం చేసిన వెంటనే రక్తపోటు కొంచెం పెరిగి ఆ తర్వాత తగ్గుతూ వస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగి రక్త నాళాలు వ్యాకోచం చెంది శరీరంలోని అవయవాలకు, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతారు. వాసోడైలేషన్ అని పిలిచే ఈ ప్రక్రియ వ్యాయామం చేసేటప్పుడు మాత్రమే జరుగుతుందన్నది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. కానీ ఆ తర్వాత కూడా చాలా సమయం ఇది కొనసాగడం శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. దీంతో ఆసక్తి కొలది వారు జరిపిన పరిశోధనల్లో నోటిలోని ఓ బ్యాక్టీరియా నైట్రేట్లతో జరుపుతున్న రసాయన చర్య ఇందుకు కారణమని స్పష్టమైంది. నైట్రిక్ ఆక్సైడ్ క్షీణించే క్రమంలో నైట్రేట్లు ఏర్పడుతుంటాయి. నోటిలోని కొన్ని రకాల బ్యాక్టీరియా ఈ నైట్రేట్లను కాస్త నైట్రైట్లుగా మార్చి మళ్లీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదపడుతుంది. మౌత్‌వాష్ వాడడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతోంది. దీంతో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిలో తగ్గుదల నమోదవుతోంది. ఇదే వాసోడైలేషన్ ప్రక్రియ కొనసాగడానికి కారణమని తేల్చారు.



## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.



## ఛాతీమంటకు ఆహార ఔషధం!

ఆహారమే ఔషధం! విచిత్రంగా అనిపించినా- కొన్ని సమస్యలకు మందుల కన్నా మనం తినే తిండే బాగా పనిచేస్తుంది. అధ్యయనాలు సైతం ఈ విషయాన్ని నొక్కిచెబుతున్నాయి. ముఖ్యంగా అసిడిటీ, గుండెల్లో మంటకు కూరగాయలు, పండ్లు అధికంగా గల ఆహారం తీసుకోవటం ఎంతగానో తోడ్పడుతున్నట్టు, ఇది మందుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు తేలటమే దీనికి నిదర్శనం. తిన్న ఆహారం జీర్ణం కావటానికి మన జీర్ణాశయం ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే ఈ ఆమ్లం కొందరిలో జీర్ణాశయాన్ని దాటుకొని పైకి గొంతులోకి ఎగదన్నుకొని (రిఫ్లక్స్) వస్తుంటుంది. దీంతో ఛాతీలో మంట, గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవటం, విడవకుండా దగ్గు, ముద్ద మింగటంలో ఇబ్బంది, గొంతులో ఏదో తట్టుకున్నట్టు అనిపించటం వంటివి వేధిస్తుంటాయి. రిఫ్లక్స్ సమస్యకు డాక్టర్లు చాలావరకు ఓమిప్రాజోల్ వంటి మందులు ఇస్తుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడితే ఎముకలు పెళుసుబారటం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎగదన్నుకొచ్చే ఆమ్లానికి ఆహారంతోనే కళ్లెం వేయటంపై పరిశోధకులు దృష్టి సారించారు. కొందరికి కూరగాయలు, పండ్లు, పప్పులు, పొట్టుతీయని ధాన్యాలు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగానూ మాంసం, పాల ఉత్పత్తులు పరిమితంగానూ తీసుకోవాలని సూచించారు. అలాగే ఆమ్లం ఎగదన్నుకు రావటాన్ని ప్రేరేపించే మద్యం, కాఫీ, టీ, చాక్లెట్, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పారు. ఇక మరికొందరికి ఆహార నియమాలేవీ లేకుండా మందులు మాత్రమే ఇచ్చి.. ఆరు వారాల తర్వాత ఫలితాలు బేరీజు వేశారు. మందులు వేసుకున్నవారిలో 54% మందిలో ఛాతీలో మంట వంటి లక్షణాలు తగ్గుముఖం పడితే.. కేవలం ఆహార నియమాలు పాటించినవారిలో 63% మందిలో ఇలాంటి లక్షణాలు తగ్గుముఖం పట్టటం విశేషం. అంటే మందుల కన్నా ఆహారమే మరింత బాగా పనిచేసిందన్నమాట. దీంతో మరో ప్రయోజనం ఏంటంటే బరువు కూడా సగటున 4 కిలోల వరకు తగ్గటం! అందువల్ల ఛాతీలోమంటకు ఇలాంటి ఆహార పద్ధతి సమర్థవంతమైన, చవకైన మార్గం కాగలదని నిపుణులు సూచిస్తున్నారు.